




నేటి ప్రభాత

# సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక

TGTEL/25/A0784.


ప్రచురణ, హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 15 ఎడిటర్ : పాలగోని రాజేష్ పేజీలు : 8, వెల రూ. 4, /- సోమవారం - 16 - జూన్ - 2025

### మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి

## ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ



- గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం
- తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం
- ఈ ప్రాజెక్ట్‌ను ఆ లేఖలో వ్యతిరేకించడం పట్ల మంత్రి ఉత్తమ్‌ను హరీశ్ రావు పొగడ్తలతో ముంచెత్తారు
- దీనిపై వెంటనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్రాన్ని కోరాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు విజ్ఞప్తి




## పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలించిన కేంద్ర అధికారులు

- డయాఫ్రంవాల్, ఐక్రన్ డ్యాల నిర్మాణాలను పరిశీలించిన కేంద్ర జల సంఘం బృందం
- కేంద్ర జలసంఘం బృందానికి సంబంధిత వివరాలు తెలియజేసిన ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు
- గోదావరి వరద వచ్చినా డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులకు ప్రతిబంధకం ఎదురుకాకుండా చర్యలు తీసుకున్నామన్న ఇంజనీరింగ్ అధికారులు

# ప్రభుత్వ బడుల్లో అత్యాధునిక సాంకేతిక బోధన..

## ఎన్జీవోలతో విద్యాశాఖ ఒప్పందం




హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ప్రముఖ ఎన్‌జీవో సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ ఎంవోయూలు కుదుర్చుకుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధనా సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ఎంవోయూ కుదుర్చుకున్నట్టు విద్యాశాఖ తెలిపింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలను ప్రభుత్వం కల్పించనుంది. ఇందుకు నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్ స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలో ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్ నిర్వహిస్తోన్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోనే ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకొంది. రాష్ట్రంలో విద్యా నాణ్యతా ప్రమాణాలను మెరుగు పరచాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగు ణంగా విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోన్న కార్యక్రమాలు, పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు వివిధ సంస్థలు ముందుకొస్తు న్నాయని ప్రభుత్వం తెలిపింది. నందన్ నీలేకని నేతృత్వంలో ఏక్ స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ఫ్లాట్‌ఫామ్‌తో 540 పాఠశాలల్లో పనిచేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి ఐదో తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్ భాషలతో పాటు మ్యాథ్స్ బేసిక్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది.

### ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై

# జీఎస్టీ తగ్గించండి

- పీయూష్ గోయల్‌ను కోరిన చంద్రబాబు
- రాష్ట్రంలోని వివిధ అంశాలపై సీఎం, కేంద్రమంత్రి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం
- అమరావతిలో సమావేశం
- హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోళ్లపై కేంద్రమంత్రికి చంద్రబాబు వినతి
- పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గించాలని కోరిక
- ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్ జీఎస్టీపైనా చర్చ
- రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వినతి పత్రం





అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖామంత్రి పియూష్ గోయల్‌తో సమావేశమ య్యారు. ఏపీ రాజధాని అమరావతిలో జరిగిన ఈ భేటీలో రాష్ట్రానికి చెందిన పలు కీలకమైన అంశాలపై ఇరువురు నేతలు కూలంకషంగా చర్చించారు. రాష్ట్ర రైతులు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా, హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోళ్ల అంశంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. పొగాకు ధరలు గణనీయంగా పడిపోయిన నేపథ్యంలో, రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వమే సుమారు రూ.300 కోట్ల వ్యయంతో 20 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేస్తున్నట్లు ఆయన కేంద్రమంత్రికి వివరించారు. ఈ ప్రక్రియ కోసం బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఏడు పొగాకు కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న ఈ రూ.300 కోట్లలో, టొబాకో బోర్డు ద్వారా మిగతా.. 2లో

## తల్లికి వందనంతో చంద్రబాబు సరికొత్త చరిత్ర: నాదెండ్ల బ్రహ్మం

### పేదలు సంతోషంగా ఉండటం జగన్‌కు ఇష్టం లేదన్న టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ




జగన్ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఆరోపణ

ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి 'తల్లికి వందనం' జమ చేసిన ఘనత చంద్రబాబుదేనని ప్రశంస

అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు, ఆయన కాలకేయ ముఠాకు రాష్ట్రం అభివృద్ధి చెందడం, పేదవాడు సంతోషంగా ఉండటం నచ్చదని, అందుకే తల్లికి వందనం పథకంపై దుష్ప్రచారం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం మండిపడ్డారు. సూపర్ సిక్స్‌లో మిగతా.. 2లో

## ఇజ్రాయెల్‌పై సరికొత్త క్షిపణిని ప్రయోగించాం: ఇరాన్

### సరికొత్త బాలిస్టిక్ మిసైల్ సిద్ధమైంది




అమెరికా థాడ్, పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలను కూడా ఛేదించుకొని వెళ్లగలది సరికొత్త క్షిపణి రేంజ్ 1200 కిలోమీటర్లుగా ఇరాన్ పేర్కొంది




## మంత్రి పొంగులేటి

- సోమవారం నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో చర్చించిన అనంతరం ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తాం
- తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయి
- కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రాంతాల ముఖ్యనేతలతో మంత్రి సమావేశం




### తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో లీడర్ కార్యక్రమం.. టార్గెట్ యూత్

- యువత, మహిళలకు రాజకీయ శిక్షణ అందించేందుకు తెలంగాణ జాగృతి 'లీడర్' కార్యక్రమాన్ని ప్రారంభం
- యువత, మహిళలకు తెలంగాణ జాగృతి ఒక రాజకీయ శిక్షణ వేదికగా మారబోతుంది
- రాజకీయాల్లోకి యువత రావడం ద్వారా స్వచ్ఛమైన రాజకీయాలకు నాంది పడుతుంది







## కనీవినీ ఎరుగని స్థాయిలో ప్రతిస్పందిస్తాం: ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక



వాషింగ్టన్: ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడుల్లో అమెరికా ప్రమేయం లేదని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. అయినా లెక్కచేయకుండా అమెరికాపై దాడికి తెగబడితే ..తమ సాయుధ దళాలు మునుపెన్నడూ కనీవినీ ఎరుగని స్థాయిలో.. టెహ్రాన్‌పై విరుచుకుపడతాయని హెచ్చరించారు. ఇరాన్ ఏ రూపంలో దాడి చేసినా తాము పూర్తి శక్తితో వాటిని తిప్పి కొడతామన్నారు. టెహ్రాన్–టెల్ అవీవ్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపడం తనకు చాలా ఈజీ అని ట్రంప్ పేర్కొన్నారు. తాను తలుచుకుంటే ఈ సంఘర్షణను వెంటనే ముగించగలనని తెలిపారు.

ఇజ్రాయెల్‌పై సరికొత్త క్షిపణిని ప్రయోగించాం: ఇరాన్

ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ పూర్తిగా నాశనం అవ్వకముందే తమతో అణు ఒప్పందం చేసుకోవాలని ట్రంప్ ఇప్పటికే టెహ్రాన్‌ను హెచ్చరించారు. ఈ మారణ హోమం ఇలాగే కొనసాగితే ఇరాన్‌లో ఏమీ మిగలదన్నారు. ఒకప్పుడు ఇరానియన్ సామ్రాజ్యంగా పేరొందిన దేశాన్ని కాపాడుకోవాలంటే అక్కడి పాలకులు ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అగ్రరాజ్యంతో చర్చలు అర్థరహితమని ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పష్టంచేశారు. ఒకవైపు తమపై దాడులకు మద్దతునిస్తూ.. మరోవైపు అణు ఒప్పందంపై చర్చలకు ఆహ్వానించడం సరికాదని అన్నారు. తాము ఇజ్రాయెల్‌పై చేస్తున్న దాడులను ఆపడానికి అమెరికా, యూకే, ఫ్రాన్స్ వంటి దేశాలు ఇజ్రాయెల్‌కు సహకరిస్తే ఆయా దేశాలకు చెందిన స్థావరాలపై దాడులు చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ మరోసారి ఇరాన్‌కు హెచ్చరికలు జారీ చేశారు. కొద్ది రోజులుగా ఇరాన్, అమెరికా మధ్య అణుఒప్పందం కోసం ఒమన్ మధ్యవర్తిత్వంలో చర్చలు జరుగుతున్నాయి. దీనిపై ఇప్పటివరకు ఇరుదేశాల మధ్య 5 భేటీలు జరిగినప్పటికీ ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం ఇజ్రాయెల్–ఇరాన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ఒమన్‌లో ఆదివారం జరగాల్సిన ఆరో విడత చర్చలను రద్దు చేసుకున్నారు.

## నేడు ఏసీబీ విచారణకు కేటీఆర్



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)కు అవినీతి నిరోధక శాఖ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ రేసు కారు కేసులో ఆయనను జూన్ 16వ తేదీన ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని కోరారు. ఇదే కేసులో ఇది కేటీఆర్‌కు రెండోసారి నోటీసులు కావడం గమనార్హం. ఇప్పటికే మే 26వ తేదీన హాజరుకావాలని నోటీసులు ఇచ్చినప్పటికీ, కేటీఆర్ అప్పటికే విదేశీ పర్యటనలో ఉండటంతో విచారణకు హాజరు కాలేకపోయారు. తాజాగా విదేశీ పర్యటన ముగిసిన నేపథ్యంలో మరోసారి నోటీసులు పంపించడంతో బీఆర్ఎస్ వర్గాల్లో ఉద్విగ్నత నెలకొంది. రేపటి విచారణలో ఏం జరుగుతుందన్నది రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఫార్ములా ఈ రేసును తలపెట్టిన తీరుపై గత ఎనిమిది నెలలుగా ఏసీబీ విచారణ జరుపుతోంది. ఈ సమయంలో అనేక అధికారులను ప్రశ్నించగా, కేసులో విదేశాలకు రూ.55 కోట్లు మళ్లించడంపై ముఖ్యమైన ఆధారాలు వెలుగులోకి వచ్చాయి. మంత్రివర్గ ఆమోదం లేకుండా హెచ్ఎండీఏ నిధుల మళ్లింపు అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కేసులో ఇప్పటికే ప్రస్తుత ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి తదితరులను ఏసీబీ విచారించింది. గతేడాది డిసెంబరు 19న ఫార్ములా ఈ రేసుకు సంబంధించి అధికారికంగా కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు, దర్యాప్తు లో భాగంగా కేటీఆర్‌ను కూడా ఒకసారి ప్రశ్నించారు. ఇప్పుడు మరోసారి విచారణకు పిలవడం కేసు వేగం పుంజుకుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## తల్లికి వందనంతో చంద్రబాబు సరికొత్త చరిత్ర: నాదెండ్ల బ్రహ్మం

అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు, ఆయన కాలకేయ ముఠాకు రాష్ట్రం అభివృద్ధి చెందడం, పేదవాడు సంతోషంగా ఉండటం నచ్చదని, అందుకే తల్లికి వందనం పథకంపై దుష్ప్రచారం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం మండిపడ్డారు. సూపర్ సిక్స్‌లో కీలకమైన 'తల్లికి వందనం' పథకం అమలయ్యేసరికి పేటీఎం గొర్రెలకు, వైసీపీ నాయకులకు గొంతులో పచ్చి వెలక్కాయ పడిందని, ఏమి మాట్లాడాలో తెలియక అవాకులు, చవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 2019 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఆర్థిక విధ్వంసంతో 2024 ఎన్నికల ముందు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఏ స్థితికి దిగజారిందో అందరికీ తెలుసని బ్రహ్మం పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతం ఇవ్వాలంటే అప్పు కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి జగన్ జమానాలో ఉండేదని, కూటమి అధికారంలోకి వచ్చాక ఏడాదిలోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్ది, ఒకపక్క అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, సూపర్ సిక్స్ అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఉత్తి బటన్లు నొక్కి డబ్బా కొట్టుకోవడం జగన్ నైజమని విమర్శించారు. ఎన్నికల ముందు విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు నొక్కేసి తనవారికి కాంట్రాక్టు బిల్లులు రిలీజు చేసిన ఘనత జగన్‌దని బ్రహ్మం ఆరోపించారు. జగన్ ఎగ్గొట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ తాను ఇవ్వడమే కాకుండా ఇచ్చిన మాట ప్రకారం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం జమ చేసిన ఘనత చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్‌దని అన్నారు. పాఠశాలలు తెరిచిన రోజే పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, బెల్టులు విద్యార్థులకు అందించిన ఘనత నారా లోకేశ్‌దని నాదెండ్ల బ్రహ్మం ప్రశంసించారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం 31 మంది మృతదేహాల గుర్తింపు పూర్తి..



అహ్మదాబాద్: అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించిన వారిలో 31 మందిని డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తించినట్టు సివిల్ ఆసుపత్రి అధికారులు వెల్లడించారు. వీరిలో 12 మంది మృతదేహాలను ఇప్పటికే వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు తెలిపారు. మిగిలిన మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని, వీరిలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ మిగిలిన మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని, వీరిలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ మృతదేహం కూడా ఉందని, ఆయన డీఎన్ఏ పరీక్ష ఫలితాలు ఇంకా రావాల్సి ఉందని అధికారులు పేర్కొన్నారు. సివిల్ ఆసుపత్రి ఏడీఎంఎస్ డాక్టర్ రజనీష్ పటేల్ మీడియాతో మాట్లాడుతూ "ఇప్పటివరకు 31 మంది వ్యక్తుల డీఎన్ఏ సరిపోలింది, వారిని గుర్తించాం. వీరిలో 12 మృతదేహాలను ఉదయ్‌పూర్, వడోదర, ఖేడా, కుషీనగర్, అహ్మదాబాద్‌లోని వారి స్వస్థలాలకు పంపించాం" అని తెలిపారు. "మిగిలిన వారి ఆప్తుల మృతదేహాలను తీసుకెళ్లేందుకు మరికొన్ని కుటుంబాలు ముందుకు రావాల్సి ఉంది. ఇతరుల డీఎన్ఏ ఫలితాలు ఇంకా రావాల్సి ఉంది" అని ఆయన వివరించారు. మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ డీఎన్ఏ పరీక్ష ఇంకా కొనసాగుతోందని డాక్టర్ పటేల్ ధ్రువీకరించారు. "ఇప్పటివరకు ఆయన డీఎన్ఏ సరిపోలలేదు. ఫలితం రాగానే సంబంధిత అధికారులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తాం" అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన 13 మంది ప్రస్తుతం చికిత్స పొందుతున్నారని కూడా ఆయన వెల్లడించారు. మృతదేహాలు తీవ్రంగా కాలిపోయి, గుర్తుపట్టలేని విధంగా ఉండటంతో, వాటిని గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్షలు తప్పనిసరి అయ్యాయి. రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్), నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్ఎఫ్ఎస్‌యూ) కు చెందిన ఫోరెన్సిక్ బృందాలు ఈ బృహత్తర గుర్తింపు ప్రక్రియను నిర్వహిస్తున్నాయి. బాధిత కుటుంబాలకు త్వరితగతిన ఊరట కలిగించేందుకు ఈ బృందాలు అహోరాత్రులు శ్రమిస్తున్నాయి. ఈ నెల 12న అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787–8 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే అదుపుతప్పి సివిల్ ఆసుపత్రి బి.జె. మెడికల్ కళాశాల సమీపంలోని జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతంలో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమాన ప్రయాణికులు, నేలపై ఉన్న నివాసితులు సహా 260 మందికి పైగా మరణించారు. ఒక ప్రయాణికుడు మాత్రం గాయాలతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ప్రమాదం వల్ల సమీప ప్రాంతాల్లో, ముఖ్యంగా అక్కడి వైద్య విద్యార్థుల వసతి గృహాలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

## ఇజ్రాయెల్‌పై సరికొత్త క్షిపణిని ప్రయోగించాం: ఇరాన్

### సరికొత్త బాలిస్టిక్ మిస్సైల్ సిద్ధమైంది

ఇంటర్నెట్‌డెస్క్: ఇజ్రాయెల్‌పై అత్యాధునిక క్షిపణిని ప్రయోగించామని ఇరాన్ ప్రకటించింది. ఆ దేశానికి చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ఈ విషయాన్ని తెలిపింది. ఆదివారం ఇరాన్ జరిపిన క్షిపణి దాడిలో హజ్ ఖాస్సేం గైడెడ్ బాలిస్టిక్ మిస్సైల్‌ను వినియోగించారు. ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నసీర్‌జాదా మే 4న ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ తమ వద్ద సరికొత్త బాలిస్టిక్ మిస్సైల్ సిద్ధమైందని ప్రకటించారు. అది అమెరికా థాడ్, పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలను కూడా ఛేదించుకొని వెళ్లగలదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ వీటిని కూడా వినియోగిస్తోంది. ఈ సరికొత్త క్షిపణి రేంజ్ 1200 కిలోమీటర్లుగా ఇరాన్ పేర్కొంది. దీని వార్ హెడ్ తన గమనాన్ని మార్చుకోగలదని.. అందుకే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ఛేదిస్తుందని వెల్లడించింది. దీనికి ఐఆర్‌జీసీ ఖుద్స్ ఫోర్స్ జనరల్ ఖాసిం సులేమానీ పేరు పెట్టినట్లు చెప్పింది. కాకపోతే దీనిని కచ్చితంగా ఏ ప్రదేశంపై ప్రయోగించిందో మాత్రం వెల్లడించలేదు. నిన్న రాత్రి ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల్లో 200 మంది గాయపడ్డారని ఇజ్రాయెల్ ప్రభుత్వం వెల్లడించింది. బెట్‌యామ్ ప్రాంతంలో దాదాపు 35 మంది ఆచూకీ గల్లంతైందని ఆ దేశ మీడియా పేర్కొంది.

ఇరాన్‌తో పోరు రోజుల్లో ముగిసేదికాదు: అమెరికా

ఇరాన్‌తో మొదలైన సంక్షోభం రోజుల్లో ముగిసే విషయం కాదని అమెరికా శ్వేతసౌధం, ఇజ్రాయెల్ అధికారులు పేర్కొన్నారు. దీనికి కొన్ని వారాల సమయం పట్టొచ్చన్నారు. ఇజ్రాయెల్ చేపట్టిన ఆపరేషన్‌కు అమెరికా అనుమతి పరోక్షంగా లభించినట్లు వారు పేర్కొన్నారు.

## నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ మంత్రి పొంగులేటి

ఖమ్మం: ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవుతుందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో చర్చించిన అనంతరం ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని చెప్పారు. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రాంతాల ముఖ్యనేతలతో మంత్రి సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉందని.. కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పొంగులేటి సూచించారు. గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ముందుకెళ్లాలని చెప్పారు. గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులనే ఎంపిక చేస్తామన్నారు. వారం రోజుల్లో 'రైతు భరోసా', సన్నాలకు బోనస్‌ను రైతుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నేతలదేనని చెప్పారు.

## పుణెలో ఘోర ప్రమాదం

### నదిలో కూలిన వంతెన.. అనేక మంది గల్లంతు!

ఇంటర్నెట్ డెస్క్: పుణెలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇంద్రాయణి నదిపై ఉన్న ఓ వంతెన కుప్పకూలింది. ఈ ఘటనలో అనేక మంది పర్యటకులు గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా ఆరుగురిని స్థానికులు రక్షించినట్లు సమాచారం. మిగతావారి కోసం గాలింపు కొనసాగుతోంది. పుణె జిల్లాలోని ఇంద్రాయణి నదిపై కుందమాలా పర్యాటక ప్రాంతానికి ఆదివారం పర్యటకులు పోటెత్తారు. అక్కడున్న ఇనుప వంతెనపై అనేక మంది వచ్చి నిలబడిన క్రమంలోనే కొంతభాగం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో అనేక మంది నదిలో కొట్టుకుపోయారు. వెంటనే రంగంలోకి దిగిన స్థానిక పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. పలువురిని రక్షించినప్పటికీ.. అనేక మంది జాడ తెలియరాలేదు. ఇంద్రాయణి నదిపై ఈ ఇనుప వంతెనను 30 ఏళ్ల క్రితం నిర్మించినట్లు స్థానిక ఎమ్మెల్యే వెల్లడించారు. ఇది కేవలం కాలినడక మార్గమే. ప్రమాద సమయంలో వంతెనపై దాదాపు 100 మంది ఉన్నారని, అందులో అనేక మంది ఒడ్డుకు చేరుకున్నప్పటికీ పలువురు గల్లంతయ్యారని చెప్పారు. ఇదిలాఉంటే, మహారాష్ట్రలో అనేక ప్రాంతాల్లో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. పుణెతోపాటు, పింప్రీ చించ్వాడ్ ప్రాంతాలకు వాతావరణశాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో లీడర్ కార్యక్రమం.. టార్గెట్ యూత్

హైదరాబాద్: తెలంగాణ యువత, మహిళలకు రాజకీయ శిక్షణ అందించేందుకు తెలంగాణ జాగృతి 'లీడర్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. యువతను రాజకీయాల్లోకి రప్పించి, సమాజంలో మార్పు తీసుకురావడానికి అవసరమైన నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత, మహిళలకు తెలంగాణ జాగృతి ఒక రాజకీయ శిక్షణ వేదికగా మారబోతుందని తెలిపారు. రాజకీయాల్లోకి యువత రావడం ద్వారా స్వచ్ఛమైన రాజకీయాలకు నాంది పడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.

ప్రశ్నించే తత్వానికి ప్రాధాన్యం

తెలంగాణ గడ్డ అంటే ప్రశ్నించే తత్వం అని కవిత పేర్కొన్నారు. ప్రశ్నించే తత్వం మనతో ఆగవద్దని, ముందు తరాలకూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో ప్రశ్నించే ఆలోచనలను ప్రోత్సహించడం ముఖ్యమని స్పష్టం చేశారు కవిత. దీని కోసం తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ నెల మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించబడతాయన్నారు. జులైలో హైదరాబాద్‌లో ప్రారంభించి, ఆగస్టు నుంచి జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంపై ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొనాలని కవిత కోరారు. ఇది ఒక నిరంతర కార్యక్రమంగా కొనసాగుతుందని ఆమె వెల్లడించారు.

ప్రజాప్రతినిధుల విధులు

సర్పంచ్ నుంచి మొదలుకుని ఎమ్మెల్యే, ఎంపీ వంటి ప్రజాప్రతినిధుల విధులు, పరిధి, పరిమితులు అందరికీ తెలియాల్సిన అవసరం ఉందని కవిత ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజాసమస్యలను గుర్తించడం, వాటిని పరిష్కరించడం, అభివృద్ధికి నిధులు సాధించడం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజాసేవ చేయాలన్న సంకల్పం ఉంటే అన్ని దారులు ప్రజాసంక్షేమం వైపు వెళ్తాయని ఆమె అన్నారు.

యువత పాత్ర

యువత, మహిళలు, తెలంగాణ వాదాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రతీ ఒక్క నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నామని కవిత పేర్కొన్నారు. చేసే పోరాటాలకు కూడా ఫలితం వచ్చే రోజు వస్తుందని ఆమె చెప్పారు. మహిళా రిజర్వేషన్ల చట్టం వచ్చినందున.. రాబోయే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో 33 శాతం మహిళా అభ్యర్థుల నాయకులు కావాల్సిన అవసరం ఉంటుందని గుర్తు చేశారు. డీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో అసెంబ్లీ సీట్లు 153కు పెరుగుతాయని, లోక్ సభ సీట్లు కూడా పెరుగుతాయని అన్నారు. కాబట్టి, మనం నాయకులను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకూ ఉద్యమిస్తామని వెల్లడించారు కవిత.

## పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలించిన కేంద్ర అధికారులు

హైదరాబాద్: పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్, బట్రస్ డ్యాంల నిర్మాణాలను కేంద్ర జల సంఘం బృందం నిన్న పరిశీలించింది. కేంద్ర జల సంఘం సభ్యుడు యోగేశ్ పైథాంకర్, చీఫ్ ఇంజనీర్ హెచ్.ఎస్. సెనెగర్, ప్రాజెక్టు అథారిటీ చీఫ్ ఇంజనీర్ రమేశ్ కుమార్ బృందం తొలుత ప్రాజెక్టు కార్యాలయానికి చేరుకుని ప్రాజెక్టు నమూనాను పరిశీలించింది. అనంతరం ప్రాజెక్టు నిర్మాణంలో సీపేజీ నివారణ కోసం నిర్మిస్తున్న బట్రస్ డ్యాం, డయాఫ్రం వాల్, గ్యాప్–1 నిర్మాణ పనులను, ఎగువ, దిగువ కాపర్ డ్యాంలు, స్పిల్ వే ప్రాంతాలను, కాంక్రీట్ మిక్సింగ్ ల్యాబ్ లను పరిశీలించింది. కేంద్ర జల సంఘం బృందానికి సీఈ కె. నరసింహమూర్తి, ఎస్ఈ రామచంద్రారెడ్డి, ఈఈలు బాలకృష్ణ, శ్రీనివాస్ సంబంధిత వివరాలను తెలిపారు. ఈ బృందం పలు విషయాలను సూక్ష్మ స్థాయిలో పరిశీలన చేసి, పనులు జరుగుతున్న తీరు, తదితర విషయాలను అడిగి తెలుసుకుంది. ప్రస్తుతానికి నిర్మాణానికి ఆటంకం లేదని, భవిష్యత్తులో వరద వస్తే ఎలా అని సి.డబ్ల్యు.సి. బృందం సందేహం వ్యక్తం చేయగా, వరద వచ్చినా డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులకు ఎలాంటి ప్రతిబంధకం ఎదురు కాకుండా ఉండేలా 19 మీటర్ల ఎత్తులో వరదను తట్టుకునేలా చర్యలు తీసుకున్నామని, ఇది 20 నుంచి 22 మీటర్లకు చేరుకున్నా పనులు సాఫీగా సాగేలా చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించారు. జులై నుంచి గోదావరి వరద ప్రవాహం పెరిగినా అక్టోబర్ చివరి నాటికి తగ్గిపోతుందని ఇంజనీర్లు వివరించారు.

## జగన్ గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది.. రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను

అమరావతి: 'తల్లికి వందనం' పథకం అద్భుత విజయం సాధించిందని, ఇది చూసి మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారికి కడుపుమంట మూడు రెట్లు పెరిగిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అందుకే, ఈ పథకం అమలు తీరుపై జగన్ రెడ్డి తన పత్రిక ద్వారా మరోసారి అసత్య ప్రచారానికి తెరలేపారని ఆరోపించారు. "తల్లికి వందనం సూపర్ సక్సెస్! తల్లుల కళ్లలో ఆనందం చూసి జగన్ రెడ్డి గారి కడుపు మంట మూడింతలు పెరిగింది. మరోసారి తన విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారు. ఆరుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న తల్లులు, లేదా అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదు. గ్రామ సచివాలయం, లేదా వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయి. దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం మీ బ్రాండ్ జగన్ రెడ్డి గారు. మీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలే అందరూ చేస్తారు అనుకుంటే ఎలా? మాది ప్రజా ప్రభుత్వం తప్పు చెయ్యం... చెయ్యనివ్వం. జగన్ రెడ్డి గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది... రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను వాడండి... కాస్త తగ్గుద్ది" అంటూ ఎద్దేవా చేశారు.




## ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించేది లేదు

అమరావతి: ఏ శాఖలో, ఎక్కడ, ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని, జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలని, అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి, వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై నిన్న ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్లు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని, సమస్యలు ఉన్న చోట సంతృప్తి పెంచేలా చూడాలని సీఎం అన్నారు. సంక్షేమం, ఉద్యోగాల కల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. వర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడులవర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలన్నారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, ఆగస్ట్ 15 కల్లా అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద అందించాలని స్పష్టం చేశారు. మరోవైపు వికలాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించడం మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలన్నారు. చౌక ధరల దుకాణాలను పెంచడం, నగదు లేదా కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే ఉచిత ఇసుక విధానం అమలులో ఇసుక లేని చోట్ల సంతృప్తి, ఇసుక ఉన్న చోట అసంతృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.



ప్రజాభిప్రాయం ఇలా

పింఛన్ల పంపిణీలో అవినీతి లేదని 85 శాతం మంది, ఇంటి దగ్గరే ఇస్తున్నారని 87.8 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 83.9 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎస్‌డీఎస్ ఫీల్డ్ సర్వేలో లబ్ధిదారులను నేరుగా కలిసి ప్రశ్నించగా పింఛన్ల పంపిణీలో అవినీతి లేదని 93.9 శాతం మంది, ఇంటి దగ్గరే ఇస్తున్నారని 93.3 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 73.3 శాతం మంది, పర్వాలేదని 23.1 శాతం మంది చెప్పారన్నారు. అన్న క్యాంటీన్లు పరిశుభ్రంగా ఉన్నాయని 80.5 శాతం, ఆహారం నాణ్యత బావుందని 79.3 శాతం, సమయపాలన పాటిస్తున్నారని 80.8 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా చెప్పారన్నారు. ఆస్పత్రి సేవలు క్వాలిటీ చెకప్‌పై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సంతృప్తి వ్యక్తం చేశారని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంతృప్తి చెందారని చెప్పారు. ఆలయాలలో సౌకర్యాలకు సంబంధించి 68 శాతం దర్శనం బాగుందని, 63.6 శాతం సౌకర్యాలు బావున్నాయని, 77.7 శాతం ప్రసాదం నాణ్యత బావుందని భక్తులు చెప్పారన్నారు. ఏపీఎస్ఆర్టీసీలో శుభ్రత, సీటింగ్ విషయంలో 53.4 శాతం, నీటి సౌకర్యం 45.2 శాతం, టాయిలెట్స్‌పై 56 శాతం, బస్సు సమయం–రూట్ వివరాలపై 61.5 శాతం, 69 శాతం మంది బస్సులు సమయానికి బయల్దేరుతున్నాయని, 69.7 శాతం సమయానికి చేరుకుంటున్నామని, 72.4 శాతం సిబ్బంది ప్రవర్తన బాగుందని, 69.7 శాతం రక్షణ కలిగి ఉన్నాయని చెప్పారన్నారు. దీపం–2లో ఎక్కువ డబ్బు వసూళ్లు చేయడం లేదని 62.8 శాతం చెప్పారని అధికారులు వివరించారు. నెలనెలా రేషన్ సరుకులు తీసుకుంటున్నామని 75.1 శాతం, నాణ్యత బాగుందని 73.8 శాతం చెప్పారన్నారు. ఎరువుల లభ్యత ఉందని 60.9 శాతం మంది రైతులు చెప్పారన్నారు. సమయానికి విత్తనాల సరఫరా జరిగిందని 63 శాతం, తమ ప్రాంతంలో డ్రగ్స్ సంబంధిత సమస్య ఉందని 27.4 శాతం, పోలీసులు స్పందిస్తున్నారని 54.5 శాతం, పబ్లిక్ ప్రాంతాల్లో వేధింపులు ఉన్నాయని 27.8 శాతం, పోలీసుల స్పందన బావుందని 59.5 శాతం, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని 56.3 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్‌లో స్లాట్ బుకింగ్ ప్రాసెస్‌పై 63.4 శాతం సంతృప్తి వ్యక్తం చేయగా, అవినీతి లేదని 62.3 శాతం మంది చెప్పారన్నారు. ఇసుక రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌పై 70.6 శాతం, లభ్యతపై 67.5 శాతం, ధర పైన 61.1 శాతం సంతృప్తి వ్యక్తం చేయగా, రెవెన్యూ ఎఫ్ లైన్‌పై ఎక్కువ డబ్బులు వసూళ్లు చేయడం లేదని 77.4 శాతం, పాస్‌బుక్ సర్వేలో ఎక్కువ మొత్తం తీసుకోలేదని 75.1 శాతం చెప్పారన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతోందని 61.6 శాతం, పంచాయతీ చెత్త సేకరణ జరుగుతోందని 56.7 శాతం, ఎన్టీఆర్ వైద్య సేవ అడ్మిషన్లపై 86.2 శాతం, సేవలపై 81.3 శాతం, ఆరోగ్య మిత్ర సాయంపై 82.4 శాతం మంది సంతృప్తి వ్యక్త చేయగా అవినీతి లేదని 78.5 శాతం తెలిపారన్నారు.

## మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ

హైదరాబాద్: గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి – బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును కేంద్రం ఆమోదించే లోపే.. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు రావాల్సి ఉండగా.. ఏపీ ఏకపక్షంగా ముందుకు వెళ్లుతుండడం అన్యాయమన్నారు. అయితే రెండు రోజుల క్రితం ఇదే అంశంపై కేంద్ర జలశక్తి మంత్రికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టును ఆ లేఖలో వ్యతిరేకించడం పట్ల మంత్రి ఉత్తమ్‌ను హరీశ్ రావు పొగడ్తలతో ముంచెత్తారు. ఏపీ తీసుకుంటున్న చర్యలు.. 2014 రాష్ట్ర పునర్విభజన చట్టంతోపాటు నది జలాల బోర్డుల నియమాలను ఉల్లంఘిస్తుందని.. దీనిపై వెంటనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్రాన్ని కోరాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని.. అలాగే రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ మీకు తోడుగా నిలుస్తుందని ఆ లేఖలో హరీశ్ రావు స్పష్టం చేశారు. మరోవైపు బనకచర్ల ప్రాజెక్టును ఏపీ నిర్మిస్తుండం.. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండడంతో శనివారం హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఇంకోవైపు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఆ క్రమంలో వాటి గురించి ఆయన స్వయంగా కేంద్రం వద్దకు వెళ్లి చర్చిస్తున్నారు. కానీ తెలంగాణలో ఆ పరిస్థితి లేదు. రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణాలకు అనుమతి కూడా తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బనకచర్ల వల్ల గోదావరి జలాల్లో తెలంగాణ వాటా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన లేఖ రాశారు.

## ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గించండి



మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న ఈ రూ.300 కోట్లలో, టొబాకో బోర్డు ద్వారా రూ.150 కోట్లను భరించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. అంతేకాకుండా, పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి కీలక ప్రక్రియలను టొబాకో బోర్డు ద్వారా సమర్థవంతంగా నియంత్రించేందుకు వీలుగా ప్రస్తుత చట్టాలకు అవసరమైన సవరణలు చేయాలని కూడా ఆయన పీయూష్ గోయల్‌ను అభ్యర్థించారు. పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించే ప్రతిపాదనను పునఃపరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రిని కోరారు. ఈ సుంకం తగ్గింపు నిర్ణయం వల్ల రాష్ట్రంలోని పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర లభించక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్' లక్ష్యాల సాధనకు కూడా ఈ నిర్ణయం ప్రతికూలంగా పరిణమిస్తుందని సీఎం గుర్తుచేశారు. ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం విధించిన అధిక సుంకాల సమస్యను కూడా చంద్రబాబు ప్రస్తావించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చలు జరిపి, సుంకాల భారాన్ని తగ్గించేలా చూడాలని ఆయన సూచించారు. ముఖ్యంగా సీఫుడ్‌పై అమెరికా విధించిన 27 శాతం సుంకాల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు 8 లక్షల మంది ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ఆక్వా రైతులపై పడుతున్న ఈ అదనపు భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి అలాగే, మామిడి గుజ్జు (మ్యాంగో పల్ప్) పై ప్రస్తుతం ఉన్న 12 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి పియూష్ గోయల్‌ను కోరారు. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఆయన ఈ సందర్భంగా గోయల్‌కు తెలియజేశారు. రాష్ట్ర రైతాంగం, పారిశ్రామిక వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com



## గురుకుల పాఠశాలలో తాత్కాలిక పోస్టులకు భర్తీ అర్హులైన ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలి

### జోనల్ అధికారి కె నిర్మల

యాచారం సూర్య న్యూస్ ( జూన్ 15):. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో హైదరాబాదు, రంగారెడ్డి జిల్లా, మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లాల్లో బాలురు బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేస్తున్నట్లు జోన్ 6-జోనల్ అధికారి కె నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 19న సరూర్నగర్ లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల నందు ( మెట్రో పిల్లర్ నెంబరు 15 70 చైతన్యపురి మెట్రో స్టేషన్) రిజిస్ట్రేషన్, డెమోకు హాజరుకావాలని కోరారు. ఉదయం 8 గంటలకు రిజిస్ట్రేషన్, 10 గంటల నుండి ఐదు గంటల వరకు సంబాధిత సబ్జెక్టులలో డెమో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంగ్లీషు, హిందీ, గణితం, ఫిజికల్, సైన్స్, బయో సైన్స్, సాంఘిక శాస్త్రం, లైబ్రరీ, హెల్త్ సూపర్వైజర్, ఫిజికల్ డైరెక్టర్, ఫిజికల్ ఎడ్యుకేషన్, టీచర్ కళాశాలకు సంబంధించి గణితం, బోటనీ, ఎకనామిక్స్, సివిక్స్, కామర్స్, సబ్జెక్టులకు తేదీ 19 6 2025 రోజున రిజిస్ట్రేషన్ డెమో ఉంటాయని సర్టిఫికెట్స్ లో పాల్గొనాలని సూచించారు.

## రైతు భరోసా ను

### రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప



యాచారం, సూర్య న్యూస్ (జూన్ 15): యాచారం మండల రైతులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాన కాలంకు సంబందించిన రైతు భరోసా మార్గదర్శకాలు వెలువడ్డాయని 2025 తేదీ 5 నుండి ఆన్ లైన్ లోనమోదు చేస్తున్నారని తెలిపారు.రైతులందరు వాన కాలం పంటకు పంట పెట్టుబడి సహయం కింద అందించే రైతు భరోసా కు అర్హులని అన్నారు. గతంలో రైతు భరోసా కు ధరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని కొత్తగా పట్టా పాసు పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు ఫారాన్ని నింపి రైతు బ్యాంకు ఖాతా వివరాలను ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాసు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ కలిపి యాచారం మండల విస్తరణ అధికారికి అందించాలని అన్నారు ఈ నెల 20 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని కావున రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.నక్కర్త, మేడిపల్లి, మల్కిజ్ గూడ, నానక్ నగర్ గ్రామాల రైతులు లు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## వడ్డెర కులస్తులకు అండగా ఉంటా

### వైకుంఠధామ నిర్మాణ పనులకు ఆర్థిక సాయం అందజేత

### కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్



యాచారం సూర్య న్యూస్ ( జూన్ 15):. మండల పరిధిలో మాల్ గ్రామములో వైకుంఠధామము లో పిచ్చి మొక్కలను తొలగించడానికి, శిథిలా వ్యవస్థలో ఉన్న వడ్డెర సంఘ సమాధులను కొత్తగా నిర్మించుకొనుటకు వడ్డెర కులస్తులకు కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ 30 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్డెర కులస్తులకు అండగా ఉంటానని తెలియజేశారు. ఆర్థిక సాయం అందించినందుకు వడ్డెర కులస్తులు శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్, పల్లపు విజయ్, గొల్లపల్లి భాస్కర్ గౌడ్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై చింతపల్లి పోలీసుల మెరుపు దాడి ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు

చింతపల్లి, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 15: పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేసి రిమాండ్ తరలించిన సంఘటన చింతపల్లి మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పక్కా పక్కాసమాచారం మేరకు చింతపల్లి మండలం ప్రశాంతపూరి తండా శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై చింతపల్లి ఎస్సై తన సిబ్బందితో మెరుపు దాడి చేసారు. ఆరుగురు వ్యక్తులను పట్టుబడి చేసి వారి వద్ద నుండి రెండు మోటార్ సైకిళ్ళు, నాలుగు సెల్ ఫోన్లు, 2000 వేలరూపాయల నగదు స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకుని వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

## శ్రీకాశిజగద్గురుమహాస్వాములవారి ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్యే



షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్15): శ్రీ కాశీ జగద్గురు డా.చంద్రశేఖర శివాచార్య మహాస్వములవారి ఆశీర్వాదం తీసుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గిరిజన నేత రఘు నాయక్ జన్మదిన సందర్భంగా వేద పాఠశాల విద్యార్థులకు అన్నదానం కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, షాద్ నగర్ పట్టణం, కిషన్ నగర్ శివారులో కాశీ వేద పాఠశాలలో శ్రీ కాశీ జగద్గురు డా.చంద్రశేఖర శివాచార్య మహాస్వములవారి ఆశీర్వాదం తీసుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , రఘు నాయక్ జన్మదిన%శీ% సందర్భంగా వేద విద్యార్థులుకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు,ఈకార్యక్రమంలో పట్టణ వీరశైవ సమాజం గౌరవ అధ్యక్షుడు అగ్గనూర్ బస్వం కిషన్ నగర్ వేద పాఠశాల అధ్యాపకుడు



సంగయ్య స్వామి,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,రఘు నాయక్, ఇబ్రహీం,బాలరాజు గౌడ్, కృష్ణ, బుడ్డ నర్సింమా,అంజి యాదవ్,మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ వృద్ధాశ్రమంలో ఘనంగా మామిడి నందిని జన్మదిన వేడుకలు



చింతపల్లి, ప్రభాత సూర్య నిధి జూలై 15: చింతపల్లి మండల కేంద్రంలో ఆదర్శ వృద్ధాశ్రమంలో మాల్ గొడకొండ్ల గ్రామానికి చెందిన మామిడాల పరమేష్- మాధవిల కూతురు మామిడి నందిని 15వ జన్మదిన వేడుకలు వృద్ధాశ్రమంలో ఆదివారం అంగరంగ వైభవంగా



జరిగాయి. వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసిన అనంతరం చిన్నారిని వారి తల్లిదండ్రులను వృద్ధులు సుఖీభవ అని ఆశీర్వదించారు. అనంతరం వృద్ధులకు భోజన వసతి ఏర్పాటు చేసి పళ్ళు పంపిణీ చేశారు. ఉమ్మడి కుటుంబాలు విచిన్నం కావడేమే ఇందుకు కారణం ఆదర్శ వృద్ధాశ్రమ నిర్వహకులు శంకరాచారి. ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం,విడి కుటుంబాల వైపు మొగ్గు చూపడం వల్ల చాలా మంది వృద్ధులకు కుటుంబ సంరక్షణ లేకుండా పోయింది. కొన్ని కుటుంబాలకు బయటి సహాయం కోరడం తప్ప వేరే మార్గం ఉండకపోవచ్చు. చాలామంది వృద్ధులను నిర్లక్ష్యం చేసి వదిలివేయడం పెరుగుతున్న వృద్ధుల జనాభాతో, వృద్ధాశ్రమాల ప్రాముఖ్యత నేడు ఎప్పుడూ లేనంతగా ఉందని చింతపల్లి ఆదర్శ వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు శంకరాచారి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధాశ్రమాన్ని పదవీ విరమణ గృహం అని కూడా పిలుస్తారని,ఇది వృద్ధుల కోసం రూపొందించబడిన నర్సింగ్, సహాయక జీవన సౌకర్యాలతో కూడిన నివాస సౌకర్యం. వారి జీవన నాణ్యతను కాపాడుకోవడానికి వారికి భోజనం, హౌస్ కీపింగ్, వైద్య సంరక్షణ వినోద కార్యకలాపాల నుండి అవసరమైన సహాయం సంరక్షణ లభిస్తుందన్నారు. వృద్ధాశ్రమం యొక్క ఉద్దేశ్యం, వేరే చోటికి వెళ్లలేని వారికి మద్దతు ఇవ్వడానికి ఎవరూ లేని వారికి సురక్షితమైన భద్రమైన స్వర్గధామం అని తెలిపారు.కొంతమంది వృద్ధులు స్వచ్ఛందంగా వృద్ధాశ్రమంలోకి మారితే, మరికొందరికి ఆర్థిక, సామాజిక ఆరోగ్య సంబంధిత పరిస్థితుల కారణంగా మారతుంటారు. వృద్ధులకు సేవ చేయడం అంటే పసిపాపలకు సేవ చేయడమేనని నిర్వాహకులు శంకరాచారి అన్నారు. చింతపల్లి వృద్ధఆశ్రమాన్ని దృష్టిలో ఉంచుకొని వృద్ధులకు తగిన సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.చింతపల్లి, ప్రభాత సూర్య నిధి జూలై 15: చింతపల్లి మండల కేంద్రంలో ఆదర్శ వృద్ధాశ్రమంలో మాల్ గొడకొండ్ల గ్రామానికి చెందిన మామిడాల పరమేష్- మాధవిల కూతురు మామిడి నందిని 15వ జన్మదిన వేడుకలు వృద్ధాశ్రమంలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసిన అనంతరం చిన్నారిని వారి తల్లిదండ్రులను వృద్ధులు సుఖీభవ అని ఆశీర్వదించారు. అనంతరం వృద్ధులకు భోజన వసతి ఏర్పాటు చేసి పళ్ళు పంపిణీ చేశారు. ఉమ్మడి కుటుంబాలు విచిన్నం కావడేమే ఇందుకు కారణం ఆదర్శ వృద్ధాశ్రమ నిర్వహకులు శంకరాచారి. ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం,విడి కుటుంబాల వైపు మొగ్గు చూపడం వల్ల చాలా మంది వృద్ధులకు కుటుంబ సంరక్షణ లేకుండా పోయింది. కొన్ని కుటుంబాలకు బయటి సహాయం కోరడం తప్ప వేరే మార్గం ఉండకపోవచ్చు. చాలామంది వృద్ధులను నిర్లక్ష్యం చేసి వదిలివేయడం పెరుగుతున్న వృద్ధుల జనాభాతో, వృద్ధాశ్రమాల ప్రాముఖ్యత నేడు ఎప్పుడూ లేనంతగా ఉందని చింతపల్లి ఆదర్శ వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు శంకరాచారి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధాశ్రమాన్ని పదవీ విరమణ గృహం అని కూడా పిలుస్తారని,ఇది వృద్ధుల కోసం రూపొందించబడిన నర్సింగ్, సహాయక జీవన సౌకర్యాలతో కూడిన నివాస సౌకర్యం. వారి జీవన నాణ్యతను కాపాడుకోవడానికి వారికి భోజనం, హౌస్ కీపింగ్, వైద్య సంరక్షణ వినోద కార్యకలాపాల నుండి అవసరమైన సహాయం సంరక్షణ లభిస్తుందన్నారు. వృద్ధాశ్రమం యొక్క ఉద్దేశ్యం, వేరే చోటికి వెళ్లలేని వారికి మద్దతు ఇవ్వడానికి ఎవరూ లేని వారికి సురక్షితమైన భద్రమైన స్వర్గధామం అని తెలిపారు.కొంతమంది వృద్ధులు స్వచ్ఛందంగా వృద్ధాశ్రమంలోకి మారితే, మరికొందరికి ఆర్థిక, సామాజిక ఆరోగ్య సంబంధిత పరిస్థితుల కారణంగా మారతుంటారు. వృద్ధులకు సేవ చేయడం అంటే పసిపాపలకు సేవ చేయడమేనని నిర్వాహకులు శంకరాచారి అన్నారు. చింతపల్లి వృద్ధఆశ్రమాన్ని దృష్టిలో ఉంచుకొని వృద్ధులకు తగిన సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

## ఉప్పరిగూడ మల్లన్న స్వామి ఆలయంలో చోరీ

### అమ్మవారి రెండు మంగళ సూత్రాలు, వెండి మట్టెలు అపహరణ


ఇబ్రహీంపట్నం,ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 15: ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామంలో మల్లన్న స్వామి ఆలయంలో చోరీ జరిగిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది.ఇబ్రహీంపట్నం సీఐ జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం ఉప్పరిగూడ గ్రామానికి చెందిన ఎల్లపల్లి శ్రీరాములు యాదవ్ (35) భార్య ఇద్దరు కలిసి మల్లన్న స్వామి ఆలయానికి ఆదివారం సాయంత్రం 4 గంటల సమయంలో వెళ్లారు. ఆలయ ప్రాంగణంలో విగ్రహాలు పడిపోయి ఉండటాన్ని గమనించారు. అలాగే మంగళసూత్ర ఆభరణాలు, దేవతల కాలి మెట్టెలు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. దీంతో ఆలయంలో దాదాపు 7.5 గ్రాముల రెండు బంగారు మంగళసూత్రాలు, రెండు తులాల రెండు జతల వెండి మెట్టెలు చోరీకి గురైనట్లు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇబ్రహీంపట్నం సీఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. సీఐ మాట్లాడుతూ ఇండ్లకు దూరంగా ఉన్నఆలయాలలో, పంట పొలాల వద్ద మచ్చిక చేస్తున్న గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు ఉన్న షెడ్డుల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## సోలిపూర్ లో బొడ్రాయి పండుగ, పూజలు



షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి(జూన్15) : షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ గ్రామంలో ఆదివారం అంగరంగ వైభవంగా బొడ్రాయి పండుగ పూజలు ఘనంగా నిర్వహించారు. సోలిపూర్ లో బొడ్రాయి ప్రతిష్ఠించిన మూడవ సంవత్సరం పూర్తిఅయిన సందర్భంగా పూజలు మరియు సాయంత్రం బోనాల పండుగ జరుపుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ముఖ్య నాయకులు, ప్రజలు బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామదేవతలు చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, గ్రామములో పాడి, పంటలు,బాగా పండాలని వర్షాలు కురవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూజారులు , సునీల్ పంతులు వెంకటేశ్వరరావు , అభిషేక్ పంతులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, చిపిరి శివరాములు యాదవ్, పులిమామిడి రాజేష్ గౌడ్, సింగపాగ అనిల్ కుమార్, చీపిరి వెంకటేష్ యాదవ్, చీపిరి రమేష్ యాదవ్, సతీష, వెంకటేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, కృష్ణయ్య, మున్నూరు నరేందర్, చీపిరి బాల్ రాజు, చీపిరి లక్ష్మయ్య, అంజయ్య, యాదయ్య, కృష్ణయ్య, సింగపగ వెంకటేష్, అంజిరెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## పీర్జాదిగూడ నగరపాలక సంస్థలో100రోజుల కార్యచరణ ప్రణాళిక -ఒక మార్పు-అభివృద్ధికి మలుపు:కమిషనర్ త్రిల్లేశ్వరరావు




పీర్జాదిగూడ- ప్రభాత సూర్య (జూన్ 15): ఒక మార్పు-అభివృద్ధికి మలుపు అను నినాదంతో ప్రారంభమైన వందరోజుల ప్రణాళిక 14వ రోజు పీర్జాదిగూడ నగరపాలక సంస్థలో ఉత్సవంలా



కొనసాగుతుందని కమిషనర్ టిఎస్ విఎన్ త్రిల్లేశ్వరరావు అన్నారు. 14వ రోజు నగరపాలక సంస్థ



పరిధిలోని వివిధ వార్డులలో నీరు నిలవకుండా నిరోధించడం,లోతట్టు ప్రాంతాలో గుంతలను పూడ్చడం ద్వారా ప్రజా సౌకర్యాన్ని మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో ఆదివారం 16 వార్డులోని విష్ణుపురి ఎన్క్లేవ్



లో లోతట్టు ప్రాంతాలను మొరం ( మట్టి) తొ పూడ్చడం జరిగిందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని పార్వతి నగర్, మల్లికార్జున్ నగర్ ఫేస్ 1, ఓం విహార్ కాలనీ, స్వరాజ్ నగర్ కాలనీలో ఇంటింటికి చెత్త సేకరణ వేరు చేయు విధానంపై అవగాహన కల్పించారు.. కాలనీలో ఇంటింటికి తిరుగుతూ చెత్త సేకరణ కంపోస్ట్ పై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇంజనీర్ సాయినాథ్ గౌడ్, మేనేజర్లు క్రాంతి కుమార్,కిషోర్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు,వర్క్ ఇన్స్పెక్టర్స్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## జాతీయ మెగా లోక్-అదాలత్ ను విజయవంతం చేసిన అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ. పరితోష్ పంకజ్ ఐపిఎస్.

సంగారెడ్డి జిల్లా: జాతీయ మెగా లోక్-అదాలత్ లో భాగంగా, జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన, రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి మరియు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న 502 - ఐ.పి.సి., 206 - సైబర్ క్రైమ్, ఇ-పెట్టి -300, డిడి కేసులు - 1279 మొత్తం = 4287 కేసులలో ఇరు వర్గాలను రాజీ కుదిరచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. జాతీయ మెగా లోక్-అదాలత్ లో భాగంగా సైబర్ క్రైమ్ రీఫండ్ నందు రాష్ట్ర స్థాయిలో జిల్లాకు ఐదవ స్థానం, కమిషనరేట్లు మినహా జిల్లాతో పోలిస్తే సంగారెడ్డి జిల్లాకు మొదటి స్థానం రావడం జరిగిందన్నారు. జిల్లాను రాష్ట్ర స్థాయిలో అగ్రగామిగా ఉంచడంలో కృషి చేసిన అధికారులు, సైబర్ క్రైమ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీపడవచ్చు అన్నారు. ముఖ్యంగా సైబర్ బాధితులకు సత్వర న్యాయం చేయాలని, టి యస్ సి యస్ బి %ళి%తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరోం డైరెక్టర్ శ్రీమతి. శిఖాగోయల్ ఐపిఎస్. గారి ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో డి4సి ని ఏర్పాటు చేసి డియస్పి స్థాయి అధికారులచే పర్యాయవేక్షించడం జరుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన సైబర్ నేరాలలో ఈ జాతీయ మెగా లోక్-అదాలత్ నందు 206 సైబర్ క్రైమ్ కేసులలో 1 కోటి, 43 లక్షల రూపాయలను తిరిగి సైబర్ బాధితులకు ఇప్పించేందుకు ఆర్డర్ కాపీలను సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు పంపించడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలెవరైనా సైబర్ మోసాలకు గురి అయినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి గాని, ఎన్ సి ఆర్ పి పోర్టల్ నందు లాగిన్ అయి దరఖాస్తు చేయవచ్చు అన్నారు. ఈ సందర్భంగా జాతీయ మెగా లోక్-అదాలత్ ను విజయవంతం చేసిన అధికారులు డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, డి4సి ఇన్స్పెక్టర్ రవి, ఐటి ఇన్స్పెక్టర్ కిరణ్, ఎస్ఐ సత్యనారాయణ, అధికారులను, కోర్ట్ డ్యూటీ, సైబర్ సెల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది

### పేద ప్రజల కోసం మూడు నెలలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంది.

### పెద్ద గొట్టిముక్కల గ్రామం పాఠశాల అభివృద్ధికి పది లక్షలు మంజూరు మెదక్ ఎంపీ రఘునందన్ రావు.

శివంపేట జూన్ 15: గ్రామాల అభివృద్ధికి బిజెపి పార్టీ కోసం కృషి చేస్తుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు మెదక్ జిల్లా శివంపేట మండలంలోని పెద్ద గొట్టేముక్కల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారతీయ జనతా పార్టీలో చేరిన సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు పెద్దపులి రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ గ్రామాలను అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ విఫలం చెందాయని ఆయన ఆరోపించారు బిజెపి ప్రభుత్వం తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు పేదల కోసం అమలు చేసి అందజేస్తుందని కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు అభివృద్ధికి సాధ్యమని ఈ సందర్భంగా చెప్పారు త్వరలో వికలాంగులు ట్రై సైకిల్ ఇప్పిస్తామని మెదక్ ఎంపీ రఘునందన్ రావు చెప్పారు గ్రామానికి ఆర్టిసి బస్సు వేయడం కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు వచ్చే సంవత్సరం పెద్ద గొట్టుముక్కల గ్రామానికి సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని సభలు హామీ ఇచ్చారు గ్రామాల్లోనూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాళ్లాస్ మల్లేశం గౌడ్ ప్రసంగిస్తూ గ్రామాల్లోనూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం అందరం కలిసి కృషి చేయాలని సూచించారు నాయకులు కార్యకర్తలు చేరిన వారు గ్రామాల అభివృద్ధి కోసం పార్టీ అభివృద్ధికి కృషి చేయవలసిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు గ్రామాల్లోనూ బిజెపి పార్టీ కమిటీలు కూడా వేసి పార్టీ బలోపేతం కోసం అందరం ఐక్యంగా ఉండి కృషి చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు గడ్డం శ్రీనివాస్ కొండలరావు పెద్దపులి రవి. ఎరుకల బిక్షపతి నరసాపూర్ ఆంజనేయులు గౌడ్ కాషా ఆంజనేయులు చారి.అశోక్ షాదుల్లా సురేష్ వినోద్ భాస్కర్ గౌడ్ శేఖర్ సుదర్శన్ శ్రీనివాస్ గౌడ్ భాస్కర్ గౌడ్ గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## నల్ల పోచమ్మకు విశేష పూజలు

కౌడిపల్లి: ప్రసిద్ధిగాంచిన నల్ల పోచమ్మ అమ్మవారికి ఆదివారం విశేష పూజలు జరిగాయి.మండలంలోని



తునికి గ్రామ శివారులోని పోచమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ అర్చకులు శివప్ప, విగ్నేష్, రాజేష్ మంత్రోత్సరణ నడుమ అమ్మవారికి అమృతాభిషేకం, కుంకుమార్చన, అలంకరణ ప్రత్యేక పూజలు జరిగాయి. ఆదివారం సెలవు దినం కావడంతో మండల వాసులతో పాటు, ఆయా ప్రాంతాలనుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో రద్దీ నెలకొంది. మహిళలు అమ్మవారికి బోనాలు, ఒడి బియ్యం సమర్పించి, ముడుపులు కట్టి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం అమ్మను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## డిప్యూటీ స్పీకర్ ని శాలువ తో సన్మానించిన చిన్నగూడూర్ కాంగ్రెసు పార్టీ నాయకులు

### సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెసు పార్టీ నాయకులు

### స్థానిక సంస్థ ఎన్నికలో ఎవరికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిన సమాన్యవాయంగా పని చేస్తాం

### -గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్


చిన్నగూడూర్ మండల కేంద్రంలో ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డోర్నకల్ శాసనసభ్యులకు డిప్యూటీ స్పీకర్ పదవి వచ్చిన సందర్భంగా ఆదివారం రోజున డాక్టర్, జె రాంచంద్రు నాయక్ గారికి చిన్నగూడూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుపూల గుచ్చి ఇచ్చి శాలువతో సత్కరించారు,ఈ కార్యక్రమంలో డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గునిగంటి కమలాకర్, మండల కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శి సూదగాని నగేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూగులోత్ బిక్కు నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు,బత్తెం రమేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు జినక శేఖర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు షైక్ జహంగిర్ పాషా,దాసరి శ్రీనివాస్ ,గంగారబోయిన శ్రీను గంగాధరి ఉప్పలయ్య, గంగారబోయిన వెంకన్న ,కాంచనపల్లి వెంకన్న గుండ్ల నిరంజన్, మోగిలి ఎల్లయ్య ,అబ్దుల్ బషీద్,పులివెంకన్న దుద్దేల ఫనిందర్, కాంగ్రెసు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు,

## ప్రత్యేక పార్లమెంట్ సమావేశం కోరుతూ ప్రధాని మోడీకి లేఖ



న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్‌పై ప్రత్యేక పార్లమెంట్ సమావేశాన్ని నిర్వహించాలంటూ ఇండియా బ్లాక్ ప్రధాని మోడీకి లేఖ రాసింది. మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ, శివసేన (యుబిటి), ఆర్‌జెడి సహా పలువురు ప్రతిపక్ష నేతలు పాల్గన్నారు. ప్రధానికి రాసిన లేఖలో పలువురు ఇండియా బ్లాక్ ఎంపిలు సంతకం చేశారు. కాంగ్రెస్ నేత జైరాంరమేష్, దీపేంద్ర హుడా, టిఎంసి నేత డెరెక్ ఒబ్రెయిన్, ఎస్‌పికి చెందిన రాంగోపాల్ యాదవ్, ఆర్‌జెడి మనోజ్ ఝా, శివసేన (యుబిటి) నేత సంజరు రౌత్ సమావేశానికి హాజరయ్యారు. డిఎంకె ఎంపి కూడా ఈ లేఖపై సంతకం చేశారు. అయితే కరుణానిధి జయంత్రి సందర్భంగా సమావేశంలో పాల్గలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. నేషనల్ కాన్ఫరెన్స్, సిపిఐ(ఎం), ఐయుఎంఎల్, సిపిఐ, ఆర్ ఎస్‌పి, విదుతలై చిరుతైగల్ కచ్చి (విసికె), సిపిఐ(ఎంఎల్) లిబరేషన్‌లు కూడా ఈలేఖపై సంతకాలు చేసినట్లు ప్రతిపక్ష నేతలు తెలిపారు. ఈ సమావేశానికి ఆప్ హాజరుకాలేదు. అయితే ప్రత్యేక సమావేశనప్ని డిమాండ్ చేస్తున్న పార్టీల్లో నేషనలిస్ట్ కాంగ్రెస్ (ఎన్‌సి) లేదు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ గురించి ఎమ్మెల్యేలు, ఎంపిలకు వివరించాలని ఇండియా బ్లాక్ కోరుతోంది.

## టారిఫ్‌ల ఒప్పందాన్ని పూర్తిగా ఉల్లంఘించిన అమెరికా



బీజింగ్ : అమెరికా చర్యలు టారిఫ్‌ల తగ్గింపు ఒప్పందాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తున్నాయని చైనా మండిపడింది. ఎఐ చిప్ ఎగుమతుల నియంత్రణపై మార్గదర్శకాలను జారీ చేయడం, చైనాకు చిప్ డిజైన్ సాఫ్ట్‌వేర్‌ను నిలిపివేయడం మరియు చైనా విద్యార్థి వీసాలను రద్దు చేయాలన్న నిర్ణయించడం వంటి చైనా ప్రయోజనాలకు హాని కలిగించే చర్యలని మండిపడింది. ఈ చర్యలు ఏకాభిప్రాయాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తున్నాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇరుదేశాల మధ్య నిలిచిపోయిన వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించేందుకు ఇటీవల భారీ సుంకాలను తగ్గించడానికి అంగీకరించిన చైనా-అమెరికా ఉమ్మడి ప్రకటనను వాణిజ్య శాఖ ప్రస్తావించింది. "అమెరికా ఏకపక్షంగా కొత్త ఆర్థిక మరియు వాణిజ్య ఘర్షణలను రెచ్చగొట్టింది. ద్వైపాక్షిక ఆర్థిక మరియు వాణిజ్య సంబంధాలలో అనిశ్చితి మరియు అస్థిరతను మరింత తీవ్రతరం చేసింది" అని వాణిజ్యశాఖ ప్రకటనలో పేర్కొంది. చైనా తన నిబద్ధతకు కట్టుబడి ఉందని తెలిపింది. తన చట్టబద్ధమైన హక్కులు మరియు ప్రయోజనాలను కాపాడుకోవడానికి ధృడమైన నిశ్చయంతో బలమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొంది. ఈ చర్యలకు తగిన ప్రతీకారం తీర్చుకుంటామని అమెరికాను హెచ్చరించింది. గతవారం ట్రంప్ అమెరికాలో చదువుతున్న చైనా విద్యార్థుల వీసాలను రద్దు చేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. చైనా నుండి 2,75,000మందికి పైగా విద్యార్థులు అమెరికా క్యాంపస్‌ల్లో చదువుతున్నారు. జెనీవాలో ఉన్నత అధికారుల మధ్య జరిగిన చర్చల తర్వాత బీజింగ్, వాషింగ్టన్ గత నెలలో 90 రోజుల పాటు ఒకరిపై ఒకరు విధించుకున్న అధిక సుంకాలను తగ్గించుకునేందుకు అంగీకరించాయి. చైనా ఒప్పందాన్ని నెమ్మదిస్తోంది అని అమెరికా వాణిజ్య కార్యదర్శి హౌవార్డ్ లుట్నిక్ పేర్కొనడంపై చైనా ఆగ్రహం వ్యక్తం చేసింది.

## జల రవాణలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం



అమరావతి : రాష్ట్రంలో జలరవాణాలో అధిక పెట్టుబడులు ఆకర్షణే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి జనార్ధన్‌రెడ్డి అన్నారు. జలరవాణా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఎపి ఇన్‌లాండ్ వాటర్ వేస్ అథారిటీ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పున్నమి ఘాట్‌లో బోట్ మారథాన్ కార్యక్రమాన్ని మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు రవాణా కంటే దాదాపు 50 శాతం తక్కువ ఖర్చుతో సరుకు రవాణా అవుతుందని చెప్పారు. దేశంలో రెండవ అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన రాష్ట్రంలో 1,555 కిలో మీటర్ల పరిధిలో నావిగేషన్‌కు అనుకూల జల మార్గాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. వీటిలో 900 కిలో మీటర్ల వరకూ జాతీయ జల మార్గాలు ఉండటం విశేషమన్నారు. ఈ జల మార్గాలతో పోర్ట్ కనెక్టివిటీ పెరుగుతుందని తెలిపారు. మరోవైపు పర్యాటకానికి ఊతమిస్తుందన్నారు. పిపిపి మోడల్‌లో ఆయా ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామన్నారు. ఇన్‌లాండ్ క్ర్యూయిజ్ టూరిజంను ప్రోత్సహించడం ప్రభుత్వ వ్యూహమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ జడ్.శివప్రసాద్, ఎపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఇన్‌లాండ్ వాటర్ వేస్ సిఇ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గమఠం భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు




న్యూఢిల్లీ : బుగ్గమఠం భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. బుగ్గమఠం భూముల అంశంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజరు కరోల్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లోగా పెద్దిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్ పై వారం రోజుల్లోగా పిటిషనర్ రిజయిండర్ దాఖలు చేయాలని ధర్మాసనం గడువు ఇచ్చింది. అప్పటివరకు భూములపై యధాతథ స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని సుప్రీం ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

# తెలంగాణలో లోకల్ బాడీ ఎన్నికలకు రంగం సిద్ధం

-వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు

-గ్రామీణ స్థాయిలో కాంగ్రెస్ పార్టీపై సానుకూలత

-పథకాల అమలుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి పెరిగిన ప్రజాధరణ





ప్రభాత సూర్య -తెలంగాణ బ్యూరో: తెలంగాణ ప్రభుత్వం లోకల్ బాడీ ఎన్నికలకు సిద్ధమైందా? అనుకున్న టార్గెట్ చేరుకోవడంతో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని అనుకుంటోందా? గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ కు సానుకూలత ఏర్పడిందా? కాంగ్రెస్ వేసిన ప్లాన్ వర్కవుట్ అయ్యిందా.? అంటే అవుననే సమధానం వస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలను వచ్చే నెలలో నిర్వహిస్తామని మంత్రులు వరుస పెట్టి చెప్తున్నారు. రాష్ట్రంలో ఎప్పటి నుంచో స్థానిక సంస్థల ఎన్నికలై ఉత్కంఠం నెలకొంది. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీ కాలం ముగిసి దాదాపు రెండేళ్లు కావస్తోంది. దీంతో ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయా? అనే ప్రశ్నలు పోటీ చేయాలనుకున్న అభ్యర్థులను వెంటాడాయి. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేస్తూ వచ్చింది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనలో కుదురుకోవడానికి కాస్త టైం పట్టింది. బీఆర్ఎస్‌పై వ్యతిరేకత ప్రజల్లో ఉన్నప్పటికీ ఎన్నికలు నిర్వహించలేకపోయింది. పథకాల అమలు, పాలనపరమైన అంశాలపైనే కాంగ్రెస్ దృష్టి పెట్టింది. ఏడాదిన్నర కాలంలో కాంగ్రెస్ తన మార్కు పాలన చూపించింది. ఇక స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వాలు అన్ని అనుకూతలు చూస్తుంది. ప్రతికూలత ఉంటే ఎన్నికలను వాయిదా వేయడం అన్ని ప్రభుత్వాలకు అలవాటే. ఇదే ఫార్ములాను కాంగ్రెస్ ప్రభుత్వం పాటించింది. ఐతే ప్రస్తుతం రాష్ట్రంలో పార్టీకి ప్రభుత్వానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్టు అంచనా వేసింది. దీంతో స్తానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం చేసింది. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం గ్రాండ్ సక్సెస్ అని చెప్పొచ్చు. ప్రతి గ్రామంలో భారీగా ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అలాగే సన్నబియ్యం పంపిణీ, ధాన్యం కొనుగోలు, రైతులకు రుణమాఫీ, మహలక్ష్మి పథకాల అమలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయి. దీంతో ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూలత ఏర్పడిందని ఆ పార్టీ నేతలు చెప్తున్నారు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే...తప్పక అన్ని స్థానాల్లో గెలుస్తుందని భావిస్తున్నారు. దీంతో ఇదే మంచి సమయమని..స్తానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అయ్యింది. వచ్చే నెలలో నోటిఫికేషన్ విడుదల చేసి వెంటనే ప్రక్రియ ముగించాలని భావిస్తోంది.

# సైకిల్‌తో ఆరోగ్యానికి లింకు!



బాల్యంలో సైకిల్‌ను అబ్బురంగా చూసి, మురిసి, నడిపించే ప్రయత్నాలు చేసి, అనుబంధాన్ని పెంచుకొని, గాయాలు చేసుకొన్న గుర్తులు ఎన్నెన్నో. సామాన్యుడి పుష్పక విమానం, పేదోడి రవాణా ద్విచక్ర వాహనం సైకిల్ లేదా బైసికిల్. అందరికీ అందుబాటు ధరల్లో లభించే ఘన చరిత్ర సైకిల్‌ది. చూడడానికి సరళంగా కనిపిస్తూ, యజమాని ఆరోగ్యాన్ని కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణకు గొడుగులు పడుతూ, సంతోషాల విందులు వడ్డిస్తూ, ప్రకృతి అందాలను పరిచయం చేస్తూ, పరిశుద్ధ గాలిని అందిస్తూ, హరిత అభివృద్ధికి దోహదపడుతూ, సాహస క్రీడలకు ఉపకరిస్తూ మనకుటుంబాలతో అమూల్య బంధాలను పెనవేసుకున్నది మనం అమితంగా ప్రేమించే సైకిల్. మానవాళికి పలురకాల అమూల్య సేవలను అందిస్తున్న సైకిల్ ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస 2018లో తీసుకున్న తీర్మానం ప్రకారం ఏటా 03 జూన్ రోజున ప్రపంచ సైకిల్ దినోత్సవం లేదా వరల్డ్ బైసికిల్ డే పాటించడం ఆనవాయితీగా మారింది. శిలాజ ఇంధనాలను వినియోగించే మోటారు సైకిల్ లేదా బైక్, కారు, బస్సు లాంటి వాహనాల వినియోగం పెరగడంతో పర్యావరణంలో కార్బన్ ఉద్గారాల పెరిగి భూతాపం లాంటి పలు విపత్తులకు దారి తీస్తున్న వేళ, మనకు ఆరోగ్య ప్రదాయిగానే కాకుండా పర్యావరణ హితం కోసం ఉపయోగపడుతున్న సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించడం, ఇతర వాహనాల వినియోగాన్ని తగ్గించడం, సుస్థిరాభివృద్ధికి ఉపయోగపడడం, రేపటి తరానికి సైకిల్ ఉపయోగాలను వివరించడం లాంటి లక్ష్యాలను ప్రపంచ సైకిల్ దినోత్సవం వేదికలు దోహదపడుతున్నాయి. 2025 ప్రపంచ సైకిల్ దినం ఇతివృత్తంగా ఆరోగ్యం, సమానత్వం, సుస్థిరాభివృద్ధికి సైకిల్ వినియోగం అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతోంది. 1817లో 'కార్ల్ వాన్ డ్రైస్' అనే వ్యక్తి సైకిల్‌ను కనుగొని, దానికి 'దండీ హార్స్' లేదా లవుఫ్‌మెషిన్ లేదా స్విఫ్ట్‌వాకర్ అని నామకరణం చేశాడు. 1880ల్లో బ్రిటీష్ పాలకుల సరదా వాహనంగా భారత్‌లోకి ప్రవేశించిన సైకిల్, అనతి కాలంలోనే ప్రజాదరణ పొందడం, 1900 ల్లో మధ్య తరగతి/ అధిక ఆదాయ వర్గాల మన్ననలు పొందింది. 1923లో ముంబాయ్‌లోని యువకులు సాహసోపేతంగా 70,000 కి.మీ సైకిల్ యాత్రను 5 ఏండ్ల పాటు నిర్వహించి ప్రపంచ పర్యాటన చేయడంతో ప్రజల దృష్టి సైకిల్‌పై పడింది. 1930ల్లో భారత ప్రభుత్వం సైక్లింగ్‌ను క్రీడగా భారత సైక్లింగ్ ఫెడరేషన్ వేదిక గుర్తించింది. 1950 ల్లో భారత్‌లో అట్లాస్ సైకిల్స్ తయారీ పరిశ్రమ నెలకొల్పారు. నేడు అన్ని వర్గాల, వయస్సుల వారితో సైకిల్ ఒక విడదీయరాని సంబంధాన్ని ఏర్పరచుకుంది. డిజిటల్ యువతలోనే కాదు, తల్లిదండ్రుల్లో కూడా సైకిల్ పట్ల కొంత నిరాదరణ నెలకొని ఉంది. మోటారు వాహనాల వరదలో సైకిల్



కొట్టుకుపోతున్నది. సైకిల్ చైయిన్ తెగిపోతున్నది. సైకిల్‌పై తల్లిదండ్రులకే ప్రేమ సన్నగిల్లుతున్న వేళ నేటి పిల్లలు, యువత కూడా సైక్లింగ్‌పట్ల ఆసక్తి చూపడం లేదు. మన ఆరోగ్యం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం ఉపకరిస్తున్న సైకిల్‌కు పూర్వ వైభవం తేవడానికి నేటి పెద్దలు పూనుకోవాలి. రేపటి ఆరోగ్యకర సమాజ స్థాపనకు విత్తులు నాటాలి.

# అసోం పౌరులకు తుపాకులిస్తారా?



సరిహద్దుల్లో అక్రమ చొరబాటుదారుల బారినుంచి తమను తాము రక్షించుకోవడానికి స్థానిక పౌరులకు ఆయుధాలు అందించడానికి అసోం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రమాదకరం, వివాదాస్పదంగా తయారైంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని అసోం రాష్ట్ర ప్రభుత్వం మారుమూల, దుర్బల ప్రాంతాల్లోని స్థానిక పౌరులు స్వయం సమాజాలకు ఆయుధాల వినియోగానికి లైసెన్సులు జారీ చేయడానికి నిర్ణయించింది. బంగ్లాదేశ్‌ను ఆనుకుని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో నివసించే స్వదేశీ సమాజాలు దుర్బలంగా ఉన్నాయని అందువల్ల వారికి ఆయుధాల వినియోగానికి లైసెన్సులు మంజూరు చేస్తే వారికి వ్యక్తిగత భద్రత సమకూరడమే కాక, వారిలో మనోధైర్యం పెరుగుతుందని అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చెబుతున్నారు. అసోంలోని అంతర్రాష్ట్ర సరిహద్దు సమీపాన గల ప్రజలకు మాత్రం ఈ విధంగా ఆయుధాల లైసెన్సులు జారీ చేయడం జరగదని స్పష్టం చేస్తున్నారు. నిర్దిష్టమైన పౌరసమాజాలకు సాయుధ లైసెన్సులు అందిస్తే విపరీతంగా దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందన్న వాస్తవాన్ని అసోం ప్రభుత్వం తెలుసుకోవడం లేదు. చట్టపరమైన అధికారానికి, ఆయుధాల వినియోగంపై గుత్తాధిపత్యానికి మధ్య ఉన్న రేఖ చెరిగిపోతుంది. స్థానికులు ఎవరో, స్థానికేతరులెవరో ఎంపిక చేయడం చాలా కష్టం. స్థానికేతరులను మినహాయించి, స్థానికులకే ఆయుధాల లైసెన్సులు అందిస్తే ఒకరిపై ఒకరికి నిఘా, పౌరసమాజాల మధ్య శత్రుత్వం పెరిగిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా ప్రవేశించే వలసదారుల ఏరివేత ప్రభుత్వ చర్యలను మరింత సంక్లిష్టం చేస్తుంది. ప్రైవేట్ వ్యక్తులు గందరగోళంలో పడతారు. ఉల్ఫా వంటి తిరుగుబాటు గ్రూపుల ఆందోళనలు, హింసాత్మక సంఘటనలతో నిత్యం సతమతమయ్యే అసోం రాష్ట్రంలో పౌరుల చేతుల్లోకి ఆయుధాలను విశేషంగా అందిస్తే మరింత హింస పెరుగుతుందే తప్ప తగ్గదు. ఆత్మరక్షణకోసం అని చెప్పుకుంటున్నా వ్యక్తిగత భద్రత పేరుతో ఆయుధాల వినియోగం విపరీతంగా పెరిగిపోతుంది.

అక్రమ ఆయుధ ప్రైవేట్ మార్కెట్‌కు ద్వారాలు తెరుస్తాయి. ఇది ఒక విధంగా పౌరులను రక్షించవలసిన ప్రధాన బాధ్యత నుంచి రాష్ట్ర ప్రభుత్వం తప్పుకున్నట్టు అవుతుంది. దుర్బల ప్రాంతాల్లో ప్రభుత్వం తన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి, భద్రతా ఉనికిని పెంచుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యామ్నాయం. ఆధునిక రాష్ట్రాల్లో హింసాత్మక సాధనాలపై, ఆయుధాలపై గుత్తాధిపత్యం ప్రభుత్వానికి, అది అమలు చేసే సంస్థల వద్దనే ఉంటుందని అందరికీ తెలుసు. భారతదేశంలో ఆయుధాల లైసెన్సులు నిబంధనల ప్రకారం అత్యంత అవసరం కలిగిన వారికి మాత్రమే జారీ అవుతాయి. ఆయుధ చట్టం 1959, ఆయుధ నిబంధనలు 2016 ప్రకారం వ్యక్తుల స్వీయ రక్షణకు ఆయుధాలను అందించడానికి కఠినతరమైన లైసెన్సింగ్ ప్రక్రియ అమలులో ఉంది. ఈ మేరకు వ్యక్తులను గుర్తించడం ఎంతో రిస్కుతో కూడుకున్నది. చట్టం ప్రకారం తుపాకీలకు లైసెన్సులు ఇవ్వడం, పర్యవేక్షించడం, తిరిగి వాటిని పొందడం ప్రభుత్వానికి కష్టతరం చేస్తాయి. చివరకు తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి ఆయుధాలు వెళ్లే ప్రమాదం ఎదురవుతుంది. అసోంలో స్థానిక ప్రజలు అనేక మంది కనీస వసతులు కరువై బతుకుతున్నారు. వీరికి ఆయుధాలను కొనుగోలు చేసే స్తోమత లేదు. సంపన్నులు మాత్రమే వీటిని కొనుగోలు చేయగలరు. అలాగే ఆయుధాల వినియోగంలో శిక్షణ పొందడం, అందులో నైపుణ్యం సాధిస్తేనే స్వీయ రక్షణకు ఆయుధాలను వినియోగించ గలుగుతారు. అసోం రాష్ట్ర ప్రభుత్వం పౌరులకు తుపాకీలు అందిస్తే ఏవైనా ఉద్రిక్తతలు పెరిగినప్పుడు ప్రభుత్వంతో పనిలేకుండా తూటాలతోనే జనం జవాబివ్వడం జరుగుతుంది. గతంలో కూడా 1985 నుంచీ అసోంలో ఆయా ప్రాంతాల వారు తుపాకీ లైసెన్సుల కోసం డిమాండ్ చేస్తున్నా గత ప్రభుత్వాలు సాహసించలేదు. ఇది రాజ్యాంగ విరుద్ధమే కాక హింస పెరుగుతుందనే భయంతో ఈ విషయాన్ని పట్టించుకోలేదు. అందువల్లనే చాలా మంది స్థానిక తెగల వారు స్థానికేతరుల ఒత్తిడి వల్ల ఒత్తిళ్లకు లొంగి భూములు అమ్ముకోవలసి వచ్చిందని అసోం ముఖ్యమంత్రి హిమంత శర్మ ఆరోపించడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. దేశంలో పౌరులకు ఆయుధాల లైసెన్సులు జారీ చేయడం అన్నది మొట్టమొదటిసారి కాదు. జమ్మూకశ్మీర్‌లో విలేజి డిఫెన్స్‌గార్డు (గ్రామ రక్షకులు)గా పౌరులకు ప్రభుత్వం శిక్షణ ఇచ్చింది. అయితే తుపాకీ లైసెన్సులు మంజూరు లోను, వినియోగం లోనూ అవకతవకలు ఎన్నో జరగడంతో ఈ పథకం పక్కదారి పట్టింది. పంజాబ్ ప్రభుత్వం కూడా స్పెషల్ పోలీస్ ఆఫీసర్లుగా ఒకనాడు పౌరులకు శిక్షణ ఇచ్చింది. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం నక్సల్స్ హింసను నివారించడానికి 2006లో గిరిజనులను సల్వాజుడుం పేరుతో నిఘా గ్రూపుగా ఏర్పాటు చేసింది. అయితే భారీ ఎత్తున అక్రమ ఆయుధాలను పట్టివేయడం, మానవ హక్కుల ఉల్లంఘన తదితర సంఘనలు చోటు చేసుకోవడంతో సుప్రీం కోర్టు జోక్యం చేసుకుంది. ఇటువంటి అమానవీయ వాతావరణం కల్పించడం యువత పెడదారి పట్టే ప్రమాదం ఉంటుందని హెచ్చరించింది. పుస్తకాలకు బదులు యువతకు తుపాకీలు అందించడం, గార్డులుగా వారిని అడవుల్లో నిలబెట్టి దోపిడీకి అవకాశం ఇచ్చినట్టు అవుతుందని సుప్రీం కోర్టు హెచ్చరించింది. చివరకు దేశ విధ్వంసానికి బాట పరిచినట్టు అవుతుందని వ్యాఖ్యానించింది. సుప్రీం కోర్టు ఇచ్చిన ఈ తీర్పు అసోం ప్రభుత్వానికి కూడా వర్తిస్తుంది. అమెరికా తుపాకీ సంస్కృతిని అసోంలో ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తే ఎన్నో హింసాత్మక సంఘటనలను రాష్ట్రం ఎదుర్కోవలసి వస్తుంది.

## ఈవీ రంగానికి పెట్టుబడుల వరద..

### వచ్చే ఐదేళ్లలో 3.4 లక్షల కోట్లు వచ్చే అవకాశం



కొలియర్స్ ఇండియా అనే కన్సల్టింగ్ సేవల సంస్థ ఇటీవల ఓ నివేదికను వెల్లడించింది. దేశంలో ఈవీ పరిశ్రమ ప్రగతిని వివరించింది. ఆ రంగంలో పెట్టుబడులు పెరిగే అవకాశాలు ఉన్నట్టు తెలిపింది. దాని ప్రకారం వచ్చే ఆరేళ్ల అంటే 2030 నాటికి దేశంలోని ఈవీ, అనుబంధ పరిశ్రమలలో రూ.3.4 లక్షల పెట్టుబడులు రానున్నాయి. ఈ రంగంలో స్థిరమైన ప్రగతి కనిపిస్తోంది. అయినప్పటికీ ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు నెమ్మదిగానే ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం 8 శాతం రేటుతో పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈవీల విక్రయాలు పెరగడానికి మెరుగైన తయారీతో పాటు చార్జింగ్ సదుపాయాల కల్పించాలి. ధరలలో అంతరాలను తగ్గించాలి. దేశంలో 2030 నాటికి అమ్ముడయ్యే వాహనాలలో 30 శాతం ఎలక్ట్రిక్ వాహనాలు ఉండాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దానికి ప్రకారం దాదాపు 8 కోట్ల ఈవీలు అమ్ముడుకావాలి. ప్రస్తుతానికి ఈ వాటా కేవలం 8 శాతం మాత్రమే ఉంది. ఇప్పటి వరకూ విక్రయించిన ఈవీలను 50 లక్షలు



దాటలేదు. ఈ ఏడాది మాత్రం 20 లక్షలు అవ్ముడవుతాయని అంచనా. ఈ ప్రకారం ప్రభుత్వం తన లక్ష్యాన్ని చేరుకోవడానికి రానున్న ఆరేళ్లలో ఏడాదికి సగటున ఆరు రెట్లు సేల్స్ పెరగాల్సి ఉంది. అయితే ఇది కొంచెం కష్టమైన విషయమే. ఈవీ రంగంలో రాబోయే ఐదు నుంచి ఆరేళ్లలో ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు పెట్టనున్నారు. ఇవి రియల్ ఎస్టేట్ అవకాశాలను, పారిశ్రామిక, గిడ్డంగుల రంగానికి ప్రోత్సాహం అందించనుంది. భూసేకరణను వేగవంతం చేయడం, లిథియం- అయాన్ బ్యాటరీలతో సహా ఈవీ మరియు ఓఈ తయారీ యూనిట్ల ఏర్పాటును వేగవంతం చేసే అవకాశం ఉంది. సబ్సిడీలు, పన్ను రాయితీలు, దేశీయంగా ఉత్పాదన, చార్జింగ్ మౌలిక సదుపాయాలు వంటి విషయాలను ఈవీల విక్రయాలకు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వీటి ద్వారానే 2030 నాటి లక్ష్యాలన్ని చేరుకోగలిగే అవకాశం లభిస్తుంది. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ శరవేగంగా విస్తరిస్తోంది. నిత్యం అనేక కంపెనీల వాహనాల విడుదలవుతున్నాయి. అతి పెద్ద జనాభా ఉన్న మన దేశంలో అనుకున్న స్థాయిలో వీటి విక్రయాలు జరగడం లేదు. ముఖ్యంగా చార్జింగ్ స్టేషన్లు సరిపడినన్ని లేకపోవడమే దీనికి ప్రధానం కారణం. అలాగే మామూలు వాహనాలతో పోల్చితే వీటి ధరలు ఎక్కువగా ఉంటున్నాయి. అక్కడక్కడా ఈవీల నుంచి పొగలు, మంటలు రేగుతున్నట్టు వస్తున్న వార్తలు కూడా వీటి కొనుగోలు వేగంగా పెరగకపోవడానికి కారణమవుతున్నాయి.

# ఇక ఏఐ లవ్..!

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో.. లేని వ్యక్తులతో నేరుగా మాట్లాడే అవకాశం**

**ఇందుకోసమే పుట్టుకొస్తున్న ప్రత్యేక ఏఐ అప్లికేషన్లు, చాట్‌బాట్‌లు**

**ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే యాప్‌లు 100 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లు**

**ఈ ఒక్క వ్యాపారంలోనే దాదాపు 67 మిలియన్ డాలర్ల ఆదాయం**

**2030 నాటికి 150 మిలియన్ డాలర్లకు చేరే అవకాశం**

**అందంగా ఉండే ఇలాంటి కృత్రిమ బంధాలతో అనర్థాలు**


ఒంటరితనం... మౌనం... వేదన... ఆలోచనలు.. ఇవి శత్రువులుగా మారి తినేస్తున్నప్పుడు... ఇక తమకు ఆత్మహత్యే శరణ్యమని తమని తాము శిక్షించుకునే స్థాయికి చేరుకుంటున్నారు వ్యక్తులు. ఒక్కరైనా ఓదార్పు అవుతారేమో, తమ బాధలను, భావాలను పంచుకుంటారేమోనని ఎదురుచూసే వారికి ఇన్నాళ్లూ నిరాశే మిగిలింది. అలాంటి వారి చుట్టూ అలుముకున్న ఆ చీకటిలో 'కృత్రిమ మేధ' ఇప్పుడు చిరు దీపంలా వెలుగుతోంది. ఒంటరి బతుకులకుతోడవుతోంది. వారి కన్నీరును తుడిచి నవ్విస్తోంది. కవ్విస్తూ కబుర్లు చెబుతోంది. చివరకు వారినే వశం చేసుకుని ఆడిస్తూ, మెల్లగా ఆలోచనలను నియంత్రిస్తూ... చివరకు వినాశనాన్ని సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 'ఆర్టిఫిషియల్ గర్ల్‌ఫ్రెండ్, బాయ్ ఫ్రెండ్ సంస్కృతి పెరగడం ఆందోళన కలిగిస్తోంది. చాట్‌బాట్‌తో మానసిక సంబంధాన్ని ఏర్పరచుకునే వ్యక్తులు మునుపటికంటే ఎక్కువ ఒంటరితనంలోకి వెళ్లిపోతారు. ఏఐ వారి మనసును బంధించి, ఆలోచించే విధానాన్ని స్వాదీనపరుచుకుంటుంది. ఇది చాలా ప్రమాదకరం' - ఎరిక్ స్మిత్, గూగుల్ మాజీ సీఈవో

### ఏఐ గర్ల్‌ఫ్రెండ్.. బాయ్ ఫ్రెండ్...


ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నయా సంస్కృతి శరవేగంగా విస్తరిస్తోంది. ఓ ఫోన్ల కంపెనీకి చెందిన సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు, బడ్స్, ఇలా అన్నింటిలోనూ ఓ వాయిస్ అసిస్టెంట్ ఉంటుంది. అలాగే ఆండ్రాయిడ్ ఫోన్లలోనూ ఇదేరకమైన వాయిస్ వినిపిస్తుంది. దీనికే ఒకప్పుడు ఆశ్చర్యపడ్డ మనకు... ప్రస్తుతం 'ఏఐ గర్ల్‌ఫ్రెండ్ (ప్రేయసి), ఏఐ బాయ్ ఫ్రెండ్ (ప్రియుడు) వర్చువల్ హస్బెండ్, డిజిటల్ ఫ్రెండ్ కమ్యూనిటీ, హెూలోగ్రాఫిక్ కంపానియన్' అనే పేర్లతో కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా తయారైన భాగస్వామితో వ్యక్తిగత బంధం ఏర్పడుతోంది. ఈ 'ఏఐ లవర్స్' యాప్‌లు కూడా చాట్ జీపీటీ, ఇతర ఏఐ టూల్స్ మాదిరిగానే పని చేస్తాయి. కాకపోతే వీటి ఉద్దేశం వేరు.

### వ్యాపార వస్తువులా...

చాట్ జీపీటీ సమాచారం ఇవ్వడానికిఉంటే... ఏఐ లవర్




చాట్‌బాట్స్ మాత్రం మనిషికి దగ్గరై, ఒంటరితనాన్ని దూరం చేస్తాయి. వీటిని వాడాలంటే కచ్చితంగా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. అంతర్జాతీయంగా భారతీయ కరెన్సీ ప్రకారం నెలకు రూ.800 నుంచి ఈ సేవలు అందుబాటులో ఉండగా మన దేశంలో ఇవి ఇంకా తక్కువ ధరకే లభిస్తున్నాయి. డబ్బు కట్టడం ఆగిపోతే కృత్రిమ ప్రేమికులు కూడా కనిపించరు. అలాగని వదిలేయరు. డబ్బులు కట్టేలా ప్రేరేపిస్తారు. ఇందుకోసమే ప్రత్యేక ఏఐ అప్లికేషన్లు, చాట్‌బాట్‌లు పుట్టుకొచ్చాయి. వీటిని గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఇప్పటి వరకూ 100 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ ఒక్క వ్యాపారంలోనే ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 67 మిలియన్ డాలర్ల ఆదాయం ఆయా సంస్థలకు వస్తోందంటేనే ఇది ఎంత పెద్ద వ్యాపారమో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు ఈ వ్యాపారం 2030 నాటికి 150 మిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు.



### స్వప్నలోకంలో విహారం..

ప్రస్తుతం మార్కెట్‌లో చాలా రకాల చాట్ బాట్స్ అందుబాటులో ఉన్నాయి. వీటిలో కొన్ని తమ వినియోగదారులకు చాట్ సర్వీసెస్ అందిస్తున్నాయి. మరికొన్ని వ్యక్తులను టార్గెట్ చేస్తున్నాయి. ఈ ప్రపంచంలోనే లేని ఓ ఊహాజనిత వ్యక్తితో మాట్లాడటమే ఏఐ లవర్‌సంస్కృతి. స్వప్న సుందరిని కళ్లముందు చూడటం వంటిదన్నమాట.ప్రపంచంలోనే లేని వ్యక్తి మనకు బదులిస్తుంటారు. మన మాటలకు స్పందిస్తారు. వారి మాటలతో తెలియకుండానే మనం ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతాం. ఒంటరిగా జీవించే వ్యక్తులకు ఇవి బాగా ఉపయోగపడతాయి. వారి ఒంటరితనాన్ని దూరం చేయడంతో పాటు తమకు ఒకరు ఉన్నారనే భావన కలిగిస్తాయి.

### సహజత్వానికి భిన్నంగా..

నిజానికి ఇది వాస్తవిక జీవితానికి విరుద్ధం. ఇలాంటి చాట్ బాట్స్‌తో ప్రయోజనాల కంటే ప్రమాదాలే ఎక్కువ. మాట్లాడే క్రమంలో మన మనసును బంధించి ఆలోచించే విధానాన్ని దెబ్బతీసి తమ ఆదీనంలోకి తెచ్చుకుంటాయి. ఇవి ఒక వ్యక్తిలో అభద్రతా భావాన్ని పెంపొందిస్తాయి. తప్పు చేసినా దానిని ఒప్పు అని చెప్పి, అదే తప్పును మళ్లీ చేయించే అవకాశం ఉంది. వ్యక్తుల మధ్య దూరం పెరగడానికి కూడా కారణమవుతాయి. యుక్త వయసు పిల్లలు సైతం కృత్రిమబంధాలకు ఆకర్షితులవ్వడం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. వాస్తవిక ప్రపంచానికి దూరంగా ఆర్టిఫిషియల్ గర్ల్ ఫ్రెండ్, బాయ్ ఫ్రెండ్‌తో బతకడం అనేది సరైన పద్ధతి కాదని, ఇలాంటి విషయాలకు అలవాటు పడితే మానసిక ఒత్తిడి(డిప్రెషన్)తో పాటు మానసిక స్థితి సైతం దెబ్బతినే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పాలనలోనూ కృత్రిమ మేధస్సు!

**21 ప్రభుత్వ విభాగాల్లో ఏఐ వినియోగానికి ఉన్న అవకాశాలపై మదింపు**

**ఐటీ శాఖ పరిధిలోని 'ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్'కు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర సర్కారు**

**అంతర్జాతీయంగా పాలన రంగంలో ఏఐ వినియోగం తీరుపై అధ్యయనం**

**ప్రభుత్వ విభాగాల అవసరాలకు సరిపోయే రీతిలో ఏఐ ఆధారిత అప్లికేషన్ల రూపకల్పన**

**పాలనలో ఏఐ వినియోగంపై ఉద్యోగులకు అవగాహన, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు**



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, ప్రజాసేవల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ)ను మేళవించి ప్రజలకు త్వరితగతిన, సమర్థవంగా సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సమాచార సాంకేతిక (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) రంగంలో వేగంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవడంలో ప్రభుత్వ శాఖలు వెనుకంజలో ఉన్నాయనే విమర్శల నుంచి బయటపడేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో కృత్రిమ మేధ వినియోగానికి ఉన్న అవకాశాలపై కసరత్తు చేస్తోంది. ప్రయోగాత్మకంగా కొన్ని ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగంతో కూడిన అప్లికేషన్లు (యాప్‌లు) ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ బాధ్యతను ఐటీ శాఖకు అనుబంధంగా ఉన్న 'ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్'కు అప్పగించింది.

### 21 ప్రభుత్వ శాఖలతో వర్క్‌షాప్

సాంకేతికత వినియోగం ద్వారా పేదరిక నిర్మూలనకు అవసరమైన విధానాల రూపకల్పనలో పేరొందిన 'జేపీఏఎల్'(జమీల్ పావర్టీ యాక్షన్ లాబ్) రాష్ట్ర పాలనలో ఏఐ వినియోగం విషయంలో ప్రభుత్వంతో జట్టుకట్టింది. ఇటీవల 21 ప్రభుత్వ శాఖలకు చెందిన 'ఏఐ నోడల్ ఆఫీసర్ల'తో వర్క్‌షాప్ నిర్వహించింది. ఆయా ప్రభుత్వ విభాగాల పరిధిలోని సంక్లిష్ట అంశాలకు ఏఐ ద్వారా ఏ తరహాలో పరిష్కారాలు సాధ్యమనే కోణంలో లోతుగా మదింపు చేశారు. అంతర్జాతీయంగా పాలన, ప్రజాసేవలో ఏఐ ప్రభావం, వినియోగం, వివిధ దేశాలు, రాష్ట్రాలు ఏఐని వినియోగిస్తున్న తీరుపై ఈ వర్క్‌షాప్‌లో నోడల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించారు.

### ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా..

వివిధ ప్రభుత్వ శాఖల అవసరాలకు తగిన ఏఐ ఆధారిత యాప్‌లు, ఏ ప్రభుత్వ విభాగానికి ఏ తరహా యాప్‌లు అవసరమనే కోణంలో ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ కసరత్తు చేస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల్లోని ఉద్యోగులకు కూడా ఏఐ పాలనలో ఏఐ వినియోగంపై అవగాహన కల్పించి, నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ శాఖల్లో దశలవారీగా ఏఐ సాంకేతికత వినియోగాన్ని పెంచేలా ఒక రోడ్‌మ్యాప్ రూపొందించే అంశంపై జేపీఏఎల్, ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ కలసి పనిచేస్తున్నాయి.

### ఇప్పటికే పలు యాప్‌లు అందుబాటులోకి..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇటీవల ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ విజయోత్సవాల్లో భాగంగా రైతులు, యువత, మహిళలు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 3 ఐటీ, ఏఐ ఆధారిత అప్లికేషన్లను విడుదల చేసింది. మరో అప్లికేషన్‌ను ప్రభుత్వమే వినియోగిస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, అగ్రికల్చర్ డేటా ఎక్స్ఛేంజీ సంయుక్తంగా ఒక అప్లికేషన్ రూపొందించాయి. వేగంగా డేటా మార్పిడి, వ్యవసాయ ఆవిష్కరణలను ఈ యాప్ వేగవంతం చేస్తుంది. రైతులు రూ.లక్షలోపు రుణాలను గతంలో మాదిరిగా వారాల తరబడి కాకుండా రెండు రోజుల వ్యవధిలోనే పొందడం సాధ్యమవుతుంది. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో 'ది మిత్ర'పేరిట ఏఐ ఆధారిత యాప్‌ను రూపొందించింది. పిల్లల్లో మాదక ద్రవ్యాల వినియోగాన్ని ప్రాథమిక స్థాయిలోనే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పసిగట్టేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. మాదక ద్రవ్య రహిత వాతావరణంలో పిల్లలు పెరిగేలా ఈ యాప్ తోడ్పడుతుంది. గ్రామీణ మహిళల్లో డిజిటల్ అక్షరాస్యత పెంపు కోసం 'సన్మతి'యాప్ రూపొందించారు. ఏఐ వినియోగంపై సాధారణ పౌరుల్లో అవగాహన పెంచడంలోనూ ఈ యాప్ సాయపడుతుంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, పథకం అమలు కోసం రూపొందించిన 'ఇందిరమ్మ యాప్'తో ప్రస్తుతం లబ్ధిదారుల పరిశీలన జరుగుతోంది. భవిష్యత్తులో ఈ యాప్ ఇందిరమ్మ ఇళ్ల పథకం అమల్లో కీలకంగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

### సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాం

జేపీఏఎల్ సహకారంతో ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో అనేక ప్రతిపాదనలు అందాయి. ఏయే విభాగాల్లో ఏయే అంశాల్లో ఏఐ వినియోగం సాధ్యమవుతుందో పరిశీలిస్తున్నాం. 21 ప్రభుత్వ శాఖల నుంచి ప్రతిపాదనలు అందినా తొలిదశలో ఐదు శాఖలను ఎంపిక చేసి ఏఐ ఆధారిత అప్లికేషన్లు తయారు చేయాలని భావిస్తున్నాం. త్వరలో సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శులతో ఈ అంశంపై ప్రత్యేక సమావేశం జరుగుతుంది.

# విస్తరిస్తున్న డేటా సెంటర్లు.. భారీగా పెట్టుబడులు

### ఈ-టూవీలర్స్‌లోనూ పెద్ద కంపెనీలే..

హీరో మోటోకార్ప్, హెూండా, టీవీఎస్, బజాజ్, సుజుకీ, యమహా.. భారత ద్విచక్ర వాహన మార్కెట్లో ఈ కంపెనీలదే రాజ్యం. మారుమూల పల్లెల్లోనూ ఈ బ్రాండ్ల వాహనాలే దర్శనమిస్తాయి. సువిశాల భారతావని అంతటా ఇవి తమ నెట్‌వర్క్‌ను దశాబ్దాలుగా పెంచుకున్నాయి. విక్రయ శాలలే కాదు సర్వీసింగ్‌ను కూడా కస్టమర్లకు చేరువ చేశాయి. మాస్ మార్కెట్‌ను పూర్తిగా ఇవి చేతుల్లోకి తీసుకున్నాయంటే ఆశ్చర్యంవేయక మానదు.



హైదరాబాద్-,ఇంత బలమున్న ఈ దిగ్గజాలు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన రంగంలోనూ పాగా వేస్తాయనడంలో సందేహం లేదు. ఆలస్యంగా ఎంట్రీ ఇచ్చినప్పటికీ బజాజ్, టీవీఎస్ తమ సత్తా చాటుతున్నాయి. హీరో మోటోకార్ప్ క్రమక్రమంగా వేగం పెంచి నవంబర్‌లో టాప్-5 స్థానానికి ఎగబాకింది. పెద్ద కంపెనీలే ఈ-టూవీలర్స్‌లోనూ అడ్డా వేస్తాయని గణాంకాలు చెబుతున్నాయి. భారత ఈ-టూవీలర్స్ పరిశ్రమ ఈ ఏడాది నవంబర్ 11 నాటికే 10,00,000 యూనిట్ల మైలురాయిని దాటింది.

### మళ్లీ హమారా బజాజ్..

2024 డిసెంబర్ తొలి వారంలో అమ్ముడైన ఎలక్ట్రిక్ టూ వీలర్స్‌లో టాప్-4 కంపెనీల వాటా ఏకంగా 82 శాతం ఉందంటే భవిష్యత్ ఎలా ఉండబోతోందో అర్థం చేసుకోవచ్చు. మిగిలిన 18 శాతం వాటా కోసం దేశవ్యాప్తంగా 200లకుపైగా బ్రాండ్లు పోటీపడుతున్నాయి. భారత స్కూటర్స్ మార్కెట్లో ఒకప్పుడు రారాజులా వెలుగొందిన బజాజ్.. ఇప్పుడు ఎలక్ట్రిక్ చేతక్ రూపంలో స్కూటర్స్ విభాగంలోకి రీఎంట్రీ ఇచ్చి హమారా బజాజ్ అనిపించుకుంటోంది. డిసెంబర్ తొలివారంలో బజాజ్ 4,988 యూనిట్లతో తొలి స్థానంలో నిలిచింది. టీవీఎస్ మోటార్ కంపెనీ 3,964 యూనిట్లతో రెండవ స్థానంలో ఉంది. ప్రస్తుతం ఈ రెండు కంపెనీల మధ్యే పోటీ తీవ్రంగా ఉంది. ఓలా 3,351, ఏథర్ ఎనర్జీ 2,523 యూనిట్లతో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఓలా అమ్మకాలు అక్టోబర్‌లో 41,775 యూనిట్ల నుంచి నవంబర్‌లో 29,191 యూనిట్లకు పడిపోయింది. దేశవ్యాప్తంగా ఈ కంపెనీ వాహనాల నాణ్యతపై ఫిర్యాదులు వెల్లువెత్తుతుండడం గమనార్హం.

### పెద్ద కంపెనీల మధ్యే పోటీ..

తదుపరితరం చేతక్‌ను డిసెంబర్ 20న ప్రవేశపెట్టేందుకు బజాజ్ రెడీ అయింది. 2019-20లో కేవలం 212 యూనిట్లు విక్రయించిన బజాజ్.. 2020-21లో 1,395 యూనిట్లు, ఆ తర్వాతి ఏడాది 8,187, 2022-23లో 36,260 యూనిట్ల అమ్మకాలు నమోదు చేసింది. ఆ తర్వాతి ఆర్థిక సంవత్సరంలో 1,15,702 యూనిట్లను సాధించింది. 2024-25 ఏప్రిల-నవంబర్‌లో 1,34,167 యూనిట్లు రోడ్డెక్కాయి. టీవీఎస్ మోటార్ కంపెనీ 2023 జనవరిలో 10,465 యూనిట్ల సేల్స్ నమోదు చేసింది. ఏడాదిలోనే ఈ సంఖ్య 47 శాతం పెరిగింది. 2024 నవంబర్‌లో ఈ కంపెనీ 26,971 యూనిట్ల అమ్మకాలను దక్కించుకుంది. ఈ నెలలోనే విదా వీ2 మోడల్‌ను ఆవిష్కరించిన హీరో మోటోకార్ప్ క్రమక్రమంగా ఈ-టూవీలర్స్‌లో పట్టు సాధిస్తోంది. ఈ కంపెనీ 2023 జనవరిలో 157 యూనిట్లు విక్రయించింది. 2024 జనవరిలో ఈ సంఖ్య 1,495కు చేరుకుంది. నవంబర్‌లో ఏకంగా 7,309 యూనిట్ల అమ్మకాలను సాధించి టాప్-5 స్థానాన్ని అందుకుంది.

### క్యూలో మరిన్ని దిగ్గజాలు..

2025 తొలి త్రైమాసికం నుంచి నేను సైతం అంటూ హెూండా మోటార్‌సైకిల్, స్కూటర్ ఇండియా రెడీ అవుతోంది. యాక్టివా-ఈ, క్యూసీ1 మోడళ్లను కంపెనీ భారత మార్కెట్లో ఇటీవలే ఆవిష్కరించింది. 2025 జనవరి 1 నుంచి బుకింగ్స్ స్వీకరిస్తారు. ఫిబ్రవరి నుంచి డెలివరీలు ప్రారంభం అవుతాయని కంపెనీ ప్రకటించింది. సంస్థకు దేశవ్యాప్తంగా 6,000 పైచిలుకు సేల్స్, సర్వీస్ టచ్‌పాయింట్స్ ఉన్నాయి. 2025లో 1,00,000 యూనిట్ల ఈ-స్కూటర్స్ తయారు చేయాలని లక్ష్యంగా చేసుకుందంటే కంపెనీకి ఉన్న ధీమా అర్థం చేసుకోవచ్చు. మరోవైపు సుజుకీ, యమహా ఎంట్రీ ఇస్తే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన పరిశ్రమ సరికొత్త రికార్డుల దశగా దూసుకెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. యమహా ఇప్పటికే హైబ్రిడ్ టూ వీలర్స్ తయారు చేస్తోంది. సుజుకీ నియో ఎలక్ట్రిక్ టూ వీలర్ కొద్ది రోజుల్లో రంగ ప్రవేశం చేయనుంది.

# 2026 టీ20 ప్రపంచకప్‌కు భారత జట్టు కూర్పుపై ఉత్కంఠ..

## సూర్య కెప్టెన్సీలో యువతకు పెద్దపీట?







- వచ్చే ఏడాది భారత్, శ్రీలంక ఆతిథ్యంలో టీ20 ప్రపంచకప్
- సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో టైటిల్ నిలబెట్టుకోవడమే లక్ష్యం
- గిల్, జైస్వాల్ తిరిగి జట్టులోకి... అభిషేక్ శర్మ నిలకడైన ప్రదర్శన
- మిడిలార్డర్‌లో తిలక్ వర్మ, శ్రేయస్ అయ్యర్‌లకు చోటు ఖాయం
- సంజూ శాంసన్ ప్రధాన వికెట్ కీపర్... రెండో స్లాట్ కోసం పోటీ
- పాండ్యా, అక్షర్, కుల్దీప్, వరుణ్ ఎంపిక లాంఛనమే
- బుమ్రా, అర్ష్‌దీప్‌తో పాటు మూడో పేసర్‌గా హర్షిత్ రాణాకు అవకాశం

వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న టీ20 ప్రపంచకప్‌నకు ఇప్పటినుంచే రంగం సిద్ధమవుతోంది. 2024 టీ20 ప్రపంచకప్ విజయం తర్వాత రోహిత్ శర్మ రిటైర్మెంట్‌తో, కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత జట్టు అద్భుత విజయాలతో దూసుకుపోతోంది. ఇప్పటివరకు ఆడిన 15 మ్యాచ్‌లలో కేవలం రెండింటిలో మాత్రమే ఓటమిపాలైంది. ఈ నేపథ్యంలో 2026 మెగా టోర్నీలో టైటిల్ నిలబెట్టుకోవడమే లక్ష్యంగా టీమిండియా వ్యూహరచన చేస్తోంది. 2025 ఐపీఎల్ ప్రదర్శన, కొందరు ఆటగాళ్లకు జాతీయ జట్టులోకి రావడానికి చివరి అవకాశంగా నిలిచింది.

ఓపెనర్లుగా గిల్, జైస్వాల్... ఆకట్టుకుంటున్న అభిషేక్

గత ఏడాది టెస్ట్ క్రికెట్, ఆ తర్వాత జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీపై దృష్టి సారించడం వల్ల పొట్టి ఫార్మాట్‌కు దూరమైన శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఐపీఎల్‌లో వీరిద్దరూ బ్యాటింగ్‌లో అదరగొట్టారు. ఇటీవలే భారత టెస్ట్ జట్టు కెప్టెన్‌గా నియమితుడైన గిల్.. శ్రీలంకతో జరిగిన చివరి టీ20 సిరీస్‌లో వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. దీంతో, సూర్యకుమార్‌కు డిప్యూటీగా గిల్‌ను ఎంపిక చేసినా ఆశ్చర్యపోనవసరం లేదు. మరోవైపు, భారత జట్టులోకి అరంగేట్రం చేసినప్పటి నుంచి అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న అభిషేక్ శర్మ, ఇంగ్లండ్‌తో జరిగిన గత టీ20 మ్యాచ్‌లో కేవలం 37 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. అతని లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలింగ్ కూడా జట్టుకు అదనపు బలం చేకూర్చనుంది.

మిడిలార్డర్‌లో తిలక్, శ్రేయస్ స్థానాలు పదిలం

మిడిలార్డర్ విషయానికొస్తే దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో వరుసగా రెండు సెంచరీలు, ఆ తర్వాత ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో క్లిష్టమైన పరిస్థితుల్లో మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడిన తిలక్ వర్మ స్థానానికి ఎలాంటి ఢోకా లేదు. ఇక, డిసెంబర్ 2023 తర్వాత భారత జట్టు తరఫున టీ20 మ్యాచ్ ఆడకపోయినప్పటికీ, 2025 ఐపీఎల్‌లో 604 పరుగులు చేసి శ్రేయస్ అయ్యర్ సత్తా చాటాడు. అంతేకాకుండా, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలో టీమిండియా తరఫున టాప్ స్కోరర్‌గా నిలవడం అతన్ని విస్మరించలేని శక్తిగా మార్చింది. శ్రేయస్ నాయకత్వ పటిమ కూడా జట్టుకు ఉపయోగపడే అవకాశం ఉంది.

వికెట్ కీపర్‌గా సంజూ... రెండో స్థానానికి పోటీ

వికెట్ కీపర్ బ్యాటర్ల విషయానికొస్తే.. 2024లో మూడు సెంచరీలు సాధించిన సంజూ శాంసన్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. అయితే, రిషభ్ పంత్ ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో రెండో వికెట్ కీపర్ స్థానం కోసం పోటీ నెలకొంది. టాప్ ఆర్డర్‌లో ఇప్పటికే చాలా మంది ఆటగాళ్లు ఉండటంతో, లోయర్ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయగల ఆటగాడి కోసం జట్టు యాజమాన్యం చూస్తోంది. ఈ క్రమంలో కేఎల్ రాహుల్‌కు జట్టులో చోటు కష్టంగా మారింది. దీంతో, జితేశ్ శర్మ, ధ్రువ్ జురెల్ మధ్యే రెండో వికెట్ కీపర్ స్థానానికి ప్రధాన పోటీ నెలకొంది. 2025 ఐపీఎల్‌లో ఆర్సీబీ విజయంలో కీలక పాత్ర పోషించిన జితేశ్ శర్మకే ఎక్కువ అవకాశాలున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

### ఆల్‌రౌండర్లు, స్పిన్నర్లు వీరే

ఆల్‌రౌండర్ల విభాగంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌ల ఎంపిక లాంఛనప్రాయమే. వీరిద్దరూ భారత జట్టులో అత్యంత కీలకమైన ఆటగాళ్లు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాగే, స్టార్ స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి కూడా జట్టులో స్థానం సంపాదించుకోవడం ఖాయం.

2024 టీ20 ప్రపంచకప్ విజయంలో భారత పేస్ దళానికి నాయకత్వం వహించిన జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ 2026లోనూ టైటిల్ నిలబెట్టుకోవడంలో కీలక పాత్ర పోషించనున్నారు. వీరిద్దరితో పాటు మూడో పేసర్ స్థానం కోసం హర్షిత్ రాణా ముందున్నాడు. బంతిని బలంగా నేలకు కొట్టే ప్రత్యేక నైపుణ్యం (హిట్ ది డెక్ బౌలర్)తో పాటు, బ్యాటింగ్ కూడా చేయగల సామర్థ్యం హర్షిత్‌కు అదనపు బలం. అతనిపై జట్టు యాజమాన్యానికి పూర్తి నమ్మకం ఉందని తెలుస్తోంది. ఒకవేళ, ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో మాదిరిగా ఒకే ఒక స్పెషలిస్ట్ పేసర్‌తో బరిలోకి దిగాలని జట్టు భావిస్తే, ఆల్‌రౌండ్ ఆప్షన్లను పెంచుకోవడానికి నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, రియాన్ పరాగ్, లేదా శివమ్ దూబేలలో ఒకరికి అవకాశం దక్కవచ్చు. ఈ మెగా టోర్నీకి ముందు (ఆసియా కప్ జరగకపోతే) భారత జట్టు కనీసం 18 టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. కాబట్టి, కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌లకు వివిధ కాంబినేషన్లను ప్రయత్నించి, సరైన జట్టును ఎంపిక చేయడానికి తగినంత సమయం ఉంది.

# కాఫీ తాగే మహిళలకు శుభవార్త!



- కాఫీ తాగే మహిళలు ఆరోగ్యంగా, ఎక్కువ కాలం జీవించే అవకాశం
- హార్వర్డ్, టొరంటో విశ్వవిద్యాలయాల అధ్యయనంలో వెల్లడి
- రోజుకు కనీసం 3 నుంచి 5 చిన్న కప్పుల కాఫీతో ప్రయోజనాలు
- టీ, ఇతర కెఫినేటెడ్ పానీయాలతో పెద్దగా లాభం లేదని పరిశోధకుల వెల్లడి
- అతిగా కాఫీ తాగడం వల్ల దుష్ప్రభావాలు తప్పవని నిపుణుల హెచ్చరిక
- ఆరోగ్యానికి కాఫీతో పాటు మంచి జీవనశైలి కూడా అత్యవసరం

కాఫీ ప్రియులకు, ముఖ్యంగా మహిళలకు ఇది నిజంగా ఓ శుభవార్త! రోజూ మీరు ఆస్వాదించే కమ్మని కాఫీ కేవలం నిద్రమత్తు వదిలించడమే కాదు, మీ ఆయురారోగ్యాలను పెంపొందించి, ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి బాటలు వేస్తుందని తాజా అధ్యయనం ఒకటి సూచిస్తోంది. హార్వర్డ్ టీ.హెచ్. చాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ మరియు టొరంటో విశ్వవిద్యాలయ పరిశోధకులు సంయుక్తంగా నిర్వహించిన ఈ అధ్యయనం, మహిళల దీర్ఘకాలిక ఆరోగ్యంపై కాఫీ సానుకూల ప్రభావాన్ని చూపుతుందని వెల్లడించింది.

### అధ్యయన వివరాలు, ముఖ్య ఫలితాలు

సుమారు 47,513 మంది మహిళల ఆహారపు అలవాట్లు, ఆరోగ్యంపై 30 ఏళ్ల పాటు సేకరించిన డేటాను విశ్లేషించిన ఈ అధ్యయనం పలు ఆసక్తికర విషయాలను వెలుగులోకి తెచ్చింది. ముఖ్యంగా, మధ్యవయసులో కాఫీని రోజూ సేవించే మహిళలు, వృద్ధాప్యంలో కూడా ఆరోగ్యంగా జీవించే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని తేలింది. రోజుకు కనీసం 3 నుంచి 5 చిన్న కప్పుల (అనగా సుమారు 2.5 ప్రామాణిక కప్పులు లేదా 315 మిల్లీగ్రాముల కెఫిన్) కాఫీ తాగే మహిళల్లో చెప్పుకోదగ్గ ప్రయోజనాలు కనిపించాయని పరిశోధకులు తెలిపారు. "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం" అంటే 70 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయసు వరకు జీవించడం, 11 ప్రధాన దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి, మంచి శారీరక పనితీరు, ఉత్తమ మానసిక ఆరోగ్యం, ఎటువంటి జ్ఞానపరమైన లోపాలు లేకపోవడం వంటి అంశాలను ఈ అధ్యయనంలో పరిగణించారు.

### ఇతర పానీయాలతో పోలిక

ఆశ్చర్యకరంగా, టీ లేదా ఇతర కెఫినేటెడ్ పానీయాల వల్ల ఆరోగ్యకరమైన వృద్ధాప్యంపై అంతగా సానుకూల ప్రభావం కనిపించలేదని ఈ అధ్యయనం పేర్కొంది. మరోవైపు, కెఫిన్ ఉన్నప్పటికీ, కోలా వంటి చక్కెర పానీయాలు ఆరోగ్యానికి హానికరం కావచ్చని కూడా పరిశోధకులు కనుగొన్నారు. కాఫీలో ఉండే ప్రత్యేక బయోయాక్టివ్ సమ్మేళనాలు ఈ ఆరోగ్య ప్రయోజనాలకు కారణం



కావచ్చని వారు అభిప్రాయపడ్డారు. అయితే, ఈ అధ్యయన ఫలితాలు ఇంకా నిపుణుల సమీక్ష (పీర్-రివ్యూ) పొందాల్సి ఉందని గమనించాలి.

నిపుణుల సూచనలు, హెచ్చరికలు

ఢిల్లీకి చెందిన పోషకాహార నిపుణురాలు డాక్టర్ సమీక్షా కల్రా మాట్లాడుతూ, "రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగడం వల్ల కాలేయ క్యాన్సర్, డయాబెటిస్, గుండె జబ్బులు, డిప్రెషన్ వంటి అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. అయితే, మోతాదుకు మించి తీసుకుంటే ఆందోళన, నిద్రలేమి, జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు" అని హెచ్చరించారు. కాఫీ వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ, అది మాత్రమే సంపూర్ణ ఆరోగ్యానికి గీటురాయి కాదని గుర్తుంచుకోవాలి. సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, తగినంత నిద్ర, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం వంటి ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా అత్యంత ఆవశ్యకమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. కాబట్టి, కాఫీని మితంగా ఆస్వాదిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తే, మహిళలు దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించవచ్చు.



# ఆ కార్ల తయారీ నిలిపివేసిన మారుతి సుజుకి!




- చైనా రేర్ ఎర్త్ ఆంక్షలతో సుజుకి స్విఫ్ట్ ఉత్పత్తికి బ్రేక్
- మే 26 నుంచి జూన్ 6 వరకు స్విఫ్ట్ తయారీ నిలిపివేత
- విడిభాగాల కొరతే ఉత్పత్తి ఆగిపోవడానికి కారణం
- పలు దేశాల ఆటో, ఏరోస్పేస్ రంగాలపై చైనా నిర్ణయ ప్రభావం

జపాన్‌కు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థ సుజుకి మోటార్, తమ పాప్యులర్ మోడల్ అయిన స్విఫ్ట్ కారు ఉత్పత్తిని తాత్కాలికంగా నిలిపివేసింది. చైనా ప్రభుత్వం రేర్ ఎర్త్ (అరుదైన మృత్తికలు) పదార్థాల ఎగుమతులపై ఆంక్షలు విధించడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ ఆంక్షల వల్ల అవసరమైన విడిభాగాలు లభించకపోవడంతో సుజుకి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. చైనా రేర్ ఎర్త్స్ ఎగుమతులపై విధించిన ఆంక్షల వల్ల ప్రభావితమైన తొలి జపనీస్ ఆటోమొబైల్ కంపెనీ సుజుకి కావడం గమనార్హం. స్విఫ్ట్ సబ్‌కాంపాక్ట్ మోడల్ (స్విఫ్ట్ స్పోర్ట్ మినహా) ఉత్పత్తిని మే 26 నుంచి జూన్ 6 వరకు నిలిపివేస్తున్నట్లు కంపెనీ గతంలోనే ప్రకటించింది. విడిభాగాల కొరత కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అప్పట్లో పేర్కొన్నప్పటికీ, ఆ కొరతకు దారితీసిన కారణాలను సుజుకి అధికారికంగా వెల్లడించలేదు. ఈ ఉత్పత్తి నిలిపివేతకు సంబంధించిన కారణాలపై వ్యాఖ్యానించడానికి కంపెనీ ప్రతినిధి నిరాకరించినట్లు తెలిసింది. ఈ వార్తను తొలుత నిక్కీ బిజినెస్ డైలీ పత్రిక ప్రచురించింది.

చైనా ఆంక్షలు - ప్రపంచ ప్రభావం

గత ఏప్రిల్ నెలలో చైనా ప్రభుత్వం అనేక రకాల రేర్ ఎర్త్ పదార్థాలు, వాటితో ముడిపడిన అయస్కాంతాల ఎగుమతులను నిలిపివేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఆటోమొబైల్ తయారీ సంస్థలు, ఏరోస్పేస్ కంపెనీలు, సెమీకండక్టర్ల తయారీదారులు, సైనిక కాంట్రాక్టర్ల సరఫరా వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ రేర్ ఎర్త్ పదార్థాలు అనేక కీలకమైన ఎలక్ట్రానిక్, మాగ్నెటిక్ భాగాల తయారీలో అత్యంత అవసరం.

చైనా ఆంక్షల కారణంగా కొన్ని యూరోపియన్ ఆటో విడిభాగాల తయారీ ప్లాంట్లు కూడా ఇప్పటికే తమ ఉత్పత్తిని నిలిపివేశాయి. ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెస్-బెంజ్ సైతం రేర్ ఎర్త్స్ కొరతను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లు సమాచారం. చైనా తీసుకున్న ఈ నిర్ణయం అంతర్జాతీయంగా అనేక పరిశ్రమలను సరఫరా సమస్యల్లోకి నెట్టింది.

## రెండు నెలలు బ్యాట్ టచ్ చేయలేదు..

# వింతగా అన్పించింది



వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్-2025 ఫైనల్‌కు సమయం ఆసన్నమవుతోంది. జూన్ 11 నుంచి 15 వరకు ప్రతిష్టాత్మక లార్డ్స్‌లో జరగనున్న తుది పోరులో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు అమీతుమీ తెల్చుకోనున్నాయి. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి రెండోసారి ఛాంపియన్‌గా నిలవాలని ఆస్ట్రేలియా భావిస్తుంటే.. మరోవైపు దక్షిణాఫ్రికా తొలి ఐసీసీ టైటిల్‌ను సొంతం చేసుకోవాలని భాస్తోంది. ఇప్పటికే లండన్‌కు చేరుకున్న ఇరు జట్లు ప్రాక్టీస్‌లో మునిగి తేలుతున్నాయి. ఇక ఫైనల్ పోరుకు ముందు తన ప్రాక్టీస్‌పై ఆసీస్ స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రెండు నెలల పాటు కనీసం బ్యాట్‌ను కూడా తను టచ్ చేయలేదని స్మిత్ చెప్పుకొచ్చాడు. కాగా ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో సెమీఫైనల్లో ఆసీస్ ఓటమి తర్వాత.. స్మిత్ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించి అందరికి షాకిచ్చాడు. ఆ తర్వాత తన సహచర ఆటగాళ్లు కొంతమంది ఐపీఎల్‌లో పాల్గొంటే.. మరి కొంతమంది డొమాస్టిక్ క్రికెట్‌లో ఆడారు. కానీ స్మిత్ మాత్రం న్యూయర్క్‌కు వెళ్లి విశ్రాంతి తీసుకున్నాడు. తన తుంటి గాయంపై ట్రైనర్‌తో కలిసి పనిచేశాడు. "నేను సాధరణంగా ఇంటిలో ఖాళీగా ఉంటే షాడో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తూనే ఉంటాను. కానీ ఈసారి మాత్రం అందుకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. అందుకే న్యూయర్క్‌కు వెళ్లిపోయాను. నేను ఇక్కడికి వచ్చి ప్రాక్టీస్‌లో తొలి షాట్ ఆడేంతవరకు కనీసం బ్యాట్‌ను కూడా టచ్ చేయలేదు. చాలా రోజులు తర్వాత బ్యాట్ పట్టుకుంటే చాలా కొత్తగా అన్పించింది. రెండు ప్రాక్టీస్ సెషన్ల తర్వాత నా లయను తిరిగి నేను అందుకున్నాను. ఇప్పుడు అంతా బాగానే ఉంది. ప్రస్తుతం ఫిట్‌నెస్ పరంగా కూడా ఎటువంటి సమస్యలు లేవు. 2014లో ఎలా ఉన్నానో ఇప్పుడు కూడా అలానే ఉన్నాను. తుంటి గాయం నుంచి పూర్తిగా కోలుకున్నాను. ఇప్పుడు తిరిగి స్లిప్స్‌లో ఫీల్డింగ్ చేసేందుకు సిద్దంగా ఉన్నాను. నేను ఇప్పటికీ ఓపెనర్‌గా రాణించగలనని భావిస్తున్నాను. కానీ నేను ఆడిన గత నాలుగు మ్యాచ్‌లలో అంత మెరుగ్గా రాణించలేకపోయాను. ఈ రోజుల్లో టాప్-4లో బ్యాటింగ్ చేసే ఎవరైనా ఓపెనర్‌గా రాణించగలరు" అని స్మిత్ ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com
సోమవారం - 16 - జూన్- 2025

# అనుష్క 'ఘాటి' నుంచి ఓ గుడ్ న్యూస్




వెండితెరకు అందరి కంటే కాస్త ఎక్కువ గ్యాప్ తీసుకుంటున్న సీనియర్ హీరోయిన్స్ లలో అనుష్క పేరు టాప్ లిస్ట్ లో ఉంది. చాలా కాలంగా పాత్రల కోసం ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు అనుష్క శెట్టి 'ఘాటి' సినిమాతో కచ్చితంగా ఆకర్షణీయమైన అనుభూతి ఇవ్వబోతోంది. కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే దర్శకుడు క్రిష్ జాగర్లమూడి ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు. ఇది వీరిద్దరి కలయికలో 'వేదం' తర్వాత వస్తున్న సినిమా కావడంతో అంచనాలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ చిత్రంలో అనుష్క పాత్ర చాలా పవర్ఫుల్ గానూ, వైవిధ్య భరితం గానూ ఉండబోతోంది. గ్లింప్స్ లో లుక్ చూసినవాళ్లు ఆమె క్యారెక్టర్‌తో పాటు సినిమా కోసం కూడ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. విక్రమ్ ప్రభు కథా నాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో రమ్యకృష్ణ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇది కేవలం ప్రతీకారం కోసం నడిచే కథే కాదు, మానవ విలువల క్షీణత, కడుపు నింపడానికి చేసే పోరాటాన్ని చూపించే కథ అంటున్నారు మేకర్స్. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. జూలై 11న పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను థియేటర్లలోకి తీసుకురానున్నారు. విడుదల పోస్టర్ లో ప్రధాన పాత్రధారులు తమ భుజాలపై బరువులు మోస్తూ, నీటిలో నడుస్తూ వెళ్తున్న దృశ్యం ఎంతో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇది సినిమాకు సంబంధించిన కంటెంట్ ను హైలెట్ చేస్తోంది. మాస్ ఎంటర్టైనర్ కాదు కానీ, ఈ కథ హృదయాలను తాకేలా ఉంటుందట. 'ఘాటి' అనే టైటిల్ కేవలం పేరుకే కాదు, కథలోని ప్రతి మూమెంట్ కూడా అదే స్థాయిలో ఆసక్తిగా ఉండబోతుందని సమాచారం. నిర్మాతలు **(యువి)** క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ కలిసి ఈ సినిమాను అత్యున్నత స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇప్పటికే టెక్నికల్‌గా, విజువల్స్ పరంగా మంచి బజ్‌ను సొంతం చేసుకున్న ఈ సినిమా ఆడియన్స్‌కు కొత్త అనుభూతిని ఇవ్వనుంది. దర్శకుడు క్రిష్ ఈ చిత్రంతో తన కెరీర్‌లో మరో బిగ్ హిట్ అందుకోవాలని చూస్తున్నాడు. వరుసగా డిఫరెంట్ సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న క్రిష్, ఈసారి అనుష్కను వినూత్నంగా చూపిస్తూ ప్రేక్షకులను శక్తివంతమైన కథలోకి తీసుకెళ్లనున్నాడు. మరి ఈ సినిమా అతనికి ఏ స్థాయిలో విజయాన్ని అందిస్తుందో చూడాలి.


# సినిమా చిత్రం


## 'కూలీ' తెలుగు రైట్స్‌తో నాగ్ బిగ్ రిస్క్.. గ్రాస్ ఎంత రావాలి?

రజనీకాంత్ నటిస్తున్న 'కూలీ' సినిమా టాలీవుడ్‌లో భారీ హైప్‌ను సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. లోకేష్ కనగరాజ్ డైరెక్షన్‌లో సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. రజనీకాంత్‌తో పాటు నాగార్జున, ఉపేంద్ర, శృతి హాసన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్, రెబా మోనికా జాన్ వంటి స్టార్ కాస్ట్‌తో ఈ సినిమా రూపొందుతోంది. అమీర్ ఖాన్ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నాడనే వార్త ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. అనిరుధ్ రవిచందర్ సంగీతం, గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రఫీతో ఈ సినిమా టెక్నికల్‌గా బలంగా ఉంది. 'కూలీ' సినిమా గోల్డ్ స్మగ్లింగ్ నేపథ్యంలో సాగే కథతో రూపొందుతోంది. ఈ సినిమా టీజర్‌లో రజనీకాంత్ గోల్డ్ చైన్‌తో చేసే యాక్షన్ సీన్ అభిమానులను ఆకర్షించింది. నాగార్జున సైమన్ అనే డాన్ పాత్రలో నటిస్తున్నాడు, ఈ రోల్ కోసం ఆయన రూ. 24 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్నట్లు సమాచారం. ఇక ఈ సినిమా ఓవర్సీస్ మార్కెట్‌లోనూ భారీ డిమాండ్‌ను సృష్టిస్తోంది, డిజిటల్, సాటిలైట్ రైట్స్ రూ. 240 కోట్లకు అమ్ముడయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా రైట్స్ కోసం తీవ్ర పోటీ నెలకొంది. ఇక తాజా సమాచారం ప్రకారం, 'కూలీ' సినిమా తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ రైట్స్‌ను అన్నపూర్ణ స్టూడియోస్, నాగార్జున రూ. 60 కోట్లకు సొంతం చేసుకున్నారని తెలుస్తోంది. ఇది నిజమైతే తమిళ డబ్బింగ్ సినిమాల్లో రికార్డ్ ధరగా నిలిచింది. గతంలో సూర్య 'కంగువ' రూ. 25 కోట్లకు, విజయ్ 'లియో' రూ. 20 కోట్లకు, రజనీకాంత్ 'జైలర్' రూ. 17 కోట్లకు అమ్ముడుపోయాయి. ఈ డీల్‌తో నాగార్జున డిస్ట్రిబ్యూటర్‌గా ఇంత భారీ రిస్క్ ఇంతవరకు తీసుకోలేదని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఎందుకంటే ఇప్పటివరకు పెద్ద సినిమాలకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ లో పెద్దగా ఇన్వాల్వ్ కాలేదు. కానీ ఈ సారి నాగ్ నమ్మకంతో రిస్క్ తీసుకోవడానికి డిసైడ్ అయ్యారు. ఈ రైట్స్ డీల్‌తో 'కూలీ' తెలుగు రాష్ట్రాల్లో బ్రేక్ ఈవెన్ కోసం రూ. 110 కోట్ల గ్రాస్ సాధించాల్సి ఉంటుందని అంచనా. రజనీకాంత్, నాగార్జున కాంబో, లోకేష్ బ్రాండ్ వాల్యూ, స్టార్ కాస్ట్‌తో ఈ టార్గెట్ సాధ్యమేనని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే, ఈ సినిమా ఆగస్టు 14న హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ 'వార్ 2'తో బాక్సాఫీస్ వద్ద ఢీకొట్టనుంది. ఈ భారీ క్లాష్ సినిమా వసూళ్లపై ప్రభావం చూపే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. మొత్తంగా, 'కూలీ' సినిమా తెలుగు రైట్స్ డీల్‌తో నాగార్జున భారీ రిస్క్ తీసుకున్నాడు. మరి ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.




## రొమాంటిక్ మూడ్‌లో స్టార్ హీరోయిన్





బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వెళ్లి గ్లోబల్ బ్యూటీగా పేరు దక్కించుకున్న ప్రియాంక చోప్రా ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధిక ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న విషయం తెల్సిందే. 92.3 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో కలిగి ఉన్న ఈ అమ్మడు ప్రస్తుతం సోషల్ మీడియాలో తన రొమాంటిక్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వైరల్ అవుతోంది. గత నెలలో జరిగిన మెట్ గాలా కార్యక్రమంలో ప్రియాంక చోప్రా పాల్గొన్న విషయం తెల్సిందే. ఆ సమయంలో ప్రియాంక చోప్రాతో పాటు ఆమె భర్త నిక్ ఇంకా కూతురు కూడా ఉన్నారు. ఇంతకు ముందే మెట్ 2025 కి సంబంధించిన ఫోటోలను ప్రియాంక చోప్రా సోషల్ మీడియాలో అభిమానులతో పాటు, ఫాలోవర్స్ తో షేర్ చేసుకుంది. మెట్ 25 అంటూ మరోసారి ప్రియాంక చోప్రా ఫోటోలను షేర్ చేసింది. సిల్వర్ కలర్ ఔట్ ఫిట్‌తో ప్రియాంక చోప్రా మెరిసి పోతుంది. ఈ స్థాయి అందం కేవలం ప్రియాంక చోప్రాకే సాధ్యం అంటూ అభిమానులు సైతం కామెంట్ చేస్తున్నారు. ఇవే ఫోటోల్లో ప్రియాంక చోప్రాతో పాటు నిక్ సైతం ఉండటంతో మరింత నెటిజన్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. సోషల్ మీడియాలో పీసీ, నిక్‌ల ఫోటోలు ఎప్పుడు షేర్ చేసినా అభిమానులు, ఫాలోవర్స్ తెగ ఎంజాయ్ చేస్తారు. ఈసారి కూడా వీరి ఫోటోలకు అభిమానులు ఫిదా అవుతూ కామెంట్ చేస్తున్నారు. వంద మిలియన్‌ల ఫాలోవర్స్‌కి చేరువ అయిన ప్రియాంక చోప్రా ఇలాంటి ఫోటోలను షేర్ చేయడం ద్వారా మరింత త్వరగా ఆ మ్యాజిక్ నెంబర్‌ను రీచ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రియాంక చోప్రాకి ఏమాత్రం తగ్గకుండా నిక్ సైతం స్టైలిష్ లుక్‌తో మెప్పించాడు. వీరిద్దరి జోడీ ఎప్పుడూ కన్నుల విందు అన్నట్టుగా ఉంటారు అనడంలో సందేహం లేదు. ఈ అంతర్జాతీయ వేడుకలో తీసుకున్న ఈ ఫోటోలను మరోసారి షేర్ చేయడం ద్వారా ప్రియాంక చోప్రా ఆ కార్యక్రమాన్ని ఏ స్థాయిలో ఆస్వాదించిందో అర్థం చేసుకోవచ్చు. ఆ కార్యక్రమం తన జ్ఞాపకాల నుంచి పోవడం లేదు అంటూ ప్రియాంక చోప్రా ఈ ఫోటోలను షేర్ చేసిన సమయంలో చెప్పుకొచ్చింది. రొమాంటిక్ మూడ్‌లో ఉన్న ఫోటోలకు మంచి రెస్పాన్స్ దక్కింది. అందుకే అభిమానులు ఈ ఫోటోలను ఎక్కువగా షేర్ చేస్తున్నారు. ప్రియాంక చోప్రా వయస్సు పెరిగిన కొద్దీ మరింత అందంగా తయారు అవుతుంది. ఈ బ్యూటీ సినిమాల విషయానికి వస్తే చాలా కాలం తర్వాత ఇండియన్ సినిమా చేస్తుంది. అది కూడా రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా రూపొందుతున్న సినిమా కావడం విశేషం. మహేష్ బాబు సినిమా తర్వాత ప్రియాంక చోప్రా ఒక బాలీవుడ్ సినిమాను చేసేందుకు సిద్ధం అయింది. ఆ సినిమాకు సంబంధించిన చర్చలు జరుగు తున్నాయి. మహేష్ బాబు సినిమా లో ప్రియాంక చోప్రా పాత్ర ఏంటి అనేది ఆసక్తికరంగా మారింది. మహేష్ బాబుకు జోడీగా ప్రియాంక చోప్రా కనిపిం చబోతుందా లేదా మరో రకంగా ఏమైనా కనిపించబోతుందా అనే చర్చ జరుగుతోంది. రాజమౌళి మాత్రం ఇప్పటి వరకు ప్రియాంక చోప్రా పాత్ర గురించి ఎలాంటి హింట్ ఇవ్వ లేదు. ముందు ముందు పీసీ మరిన్ని ఇండి యన్ సినిమాలతో పాటు హాలీ వుడ్ సిరీస్‌లను, సిని మాలను చేయాలని అభిమానులు కోరు కుంటున్నారు.

## ఆయేషా ఖాన్.. ఒక్కసారిగా హీట్ పుట్టించేసిందిగా!




బాలీ వుడ్ బ్యూటీ ఆయేషా ఖాన్ గురించి అందరికీ తెలిసిందే. టాలీవుడ్ మాస్ కా దాస్ విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీతో ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చి అమ్మడు. ఆ మూవీలో మోత మోగిపోద్ది అంటూ తన వేరే లెవెల్ గ్లామర్ అండ్ స్టెప్పులతో మోత మోగించేసింది. సింపుల్ గా చెప్పాలంటే ఆమె వల్ల సాంగ్ హిట్టయింది. అయితే అంతకుముందే శ్రీవిష్ణు ఓం భీమ్ బుష్ మూవీలో ఛాన్స్ దక్కించుకున్నా.. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరితో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. ఆ సినిమాలో తన యాక్టింగ్, గ్లామర్ తో ఆకట్టుకుందనే చెప్పాలి ఆయేషా ఖాన్. అలా టాలీవుడ్ లో స్పెషల్ ఫ్యాన్ బేస్ ఆమె సొంత మైంది. కానీ అప్పటికే చాలా ఏళ్ల క్రితం ఆయేషా.. తెలుగులో ఓ మూవీ చేసింది. విశ్వక్ సేన్ గెస్ట్ రోల్ లో నటించిన ముఖచిత్రంతో ఇండస్ట్రీలోకి వచ్చినా.. ఆ తర్వాత హిందీ సీరియల్స్ కు పరిమితమైంది. హిందీ బిగ్ బాస్ తో మళ్లీ క్రేజ్ సంపాదించుకోగా.. సినిమా ఛాన్స్ లు వచ్చాయి. ఇప్పుడు పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న బ్యూటీ.. సోషల్ మీడియాలో కూడా ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటోంది. ఎప్పటికప్పుడు తన ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటున్న అమ్మడు.. కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంటుంది. తరచూ ట్రెండింగ్ సాంగ్స్ కు రీల్స్ చేస్తూ తెగ ట్రెండ్ అవుతుంటుంది ఆయేషా ఖాన్. అటు ట్రెడిషనల్ గా.. ఇటు మోడ్రన్ గా అందాలు ఆరబోసి అందరినీ ఫిదా చేస్తుంటుంది అమ్మడు. రీసెంట్ గా ఒక్కసారిగా నెట్టింట హీట్ పుట్టించింది. ఫ్లోరల్ ఫ్రాక్ వేసుకున్న బ్యూటీ.. రకరకాల పోజులతో మైండ్ బ్లాక్ చేసిందని చెప్పాలి. సింపుల్ గా హెయిర్ లీవ్ చేసి కుర్రాళ్ల మనసులు దోచేసుకుంది ఆయేషా ఖాన్. బెడ్ పై ఇచ్చిన పోజులు అయితే వేరే లెవెల్. ప్రస్తుతం ఆయేషా ఖాన్ పిక్స్ నెట్టింట ఫుల్ వైరల్ మారగా, ఆమె అందానికి ఎవరైనా ఫ్లాట్ అవ్వకుండా ఉంటారా అని నెటిజన్లు అంటున్నారు. బ్యూటీ లుక్స్ కు ఫ్లాట్ అయ్యామని చెబుతున్నారు. క్యూట్ గా ఉంటూనే హీట్ పుట్టించిందని కామెంట్లు పెడుతున్నారు. అందానికి ఇమేజ్ అంటూ ఆకాశానికెత్తేస్తున్నారు.





## మిరాయ్ తో అయినా మిరాకిల్స్ చేస్తాడా?



కెమెరామెన్స్ డైరెక్టర్స్‌గా మారి మిరాకిల్స్ చేసిన వారు కొంత మందే. ఆ జాబితాలో చేరాలని పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నాలు చేస్తున్నాడు యంగ్ సినిమాటోగ్రాఫర్, డైరెక్టర్ కార్తిక్ ఘట్టమనేని. %-%ప్రేమ ఇష్క్ కాదల్ - మూవీతో కెమెరామెన్‌గా కెరీర్ ప్రారంభించిన కార్తిక్ - కార్తికేయ - తరువాత %-%సూర్య వర్సెస్ సూర్య%-% సినిమాతో దర్శకుడిగా తన అదృష్టాన్ని పరీక్షించుకున్నాడు. డైరెక్టర్ చందూ మొండేటి డైలాగ్స్ అందించి ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల్ని అలరించలేకపోయింది. టాప్ హిట్ సినిమాలతో బెస్ట్ సినిమాటోగ్రఫీని అందించిన కార్తీక్ దర్శకుడిగా తన సత్తా చాటాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నాడు. మాస్ మహారాజా రవితేజతో కార్తీక్ చేసిన యాక్షన్ డ్రామా - ఈగల్ -. కన్ఫ్యూజ్ స్క్రీన్‌ప్లేతో చేసిన ఈ మూవీకి కార్తీక్ డైరెక్టర్, కెమెరామెన్, ఎడిటర్ కూడా. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌గా నిలిచి షాక్ ఇచ్చింది. అయినా సరే డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని టాలెంట్‌పై ఉన్న నమ్మకంతో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తనతో మరో భారీ మూవీకి శ్రీకారం చుట్టింది. అదే %-%మిరాయ్ -. ఓ ఫాంటసీ స్టోరీతో భారీ హంగులతో ఈ మూవీని రూపొందిస్తున్నారు. మంచు మనోజ్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాపై కార్తీక్ ఘట్టమనేని భారీ అంచనాలు పెట్టుకున్నాడు. ఆగస్టు 1న భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా రిలీజ్ కాబోతోంది. రితిక నాయక్, శ్రియా శరన్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. జయరామ్, జగపతిబాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.- ఈగల్ - మూవీతో భారీ డిజాస్టర్‌ని ఎదుర్కొన్న కార్తీక్ ఘట్టమనేని -మిరాయ్ - తో మళ్లీ ట్రాక్‌లోకి రావాలని భావిస్తున్నాడు. టీజర్‌లో రివీల్ చేసిన అంశాలు సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఓ సూపర్ హీరో కథతో తెరకెక్కుతున్న ఈ సినిమా కార్తీక్ ఘట్టమనేనికి బిగ్ కంబ్యాక్ గా నిలవడం ఖాయమనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. అంతా భావిస్తున్నట్టే కార్తీక్ ఘట్టమనేని - మిరాయ్ - తో మిరాకిల్స్ చేస్తాడా? అన్నది తెలియాలంటే ఆగస్టు 1 వరకు వేచి చూడాల్సిందే.

## 'థగ్ లైఫ్' అంచనాలు పెంచే మరో ఎలిమెంట్ ఇది..!

యూనివర్శిల్ స్టార్ కమల్ హాసన్, లెజెండ్రీ డైరెక్టర్ మణిరత్నం కాంబోలో రూపొందిన థగ్ లైఫ్ సినిమా ఈ వారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. సినిమాకు ఇప్పటికే ప్రమోషన్ కార్యక్రమాలతో బజ్ క్రియేట్ చేశారు. జూన్ 5న భారీ ఎత్తున విడుదల కాబోతున్న ఈ సినిమా నుంచి మరో పాటను తాజాగా విడుదల చేశారు. విశ్వద నాయకా అంటూ సాగే ఈ పాట మరోసారి థగ్ లైఫ్‌ను వార్తల్లో నిలిపింది. సినిమా కథ, నేపథ్యం గురించి ఈ పాటలో క్లీయర్‌గా, అర్థం అయ్యే విధంగా చెప్పే ప్రయత్నం చేశారు. అంతే కాకుండా కమల్ పాత్ర విషయంలోనూ ఈ పాటలో లీడ్ ఇచ్చినట్లుగా ఉంది అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు వచ్చిన మూడు పాటలకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. మూడు పాటలకు మూడు పాటలు విభిన్నంగా నిలిచాయి. తాజాగా వచ్చిన విశ్వద నాయక పాట కూడా లిరిక్స్ పరంగానే కాకుండా, మ్యూజిక్ పరంగా కూడా మెప్పించింది. కమల్ హాసన్ పాత్రకు సంబంధించిన వేరియేషన్స్‌ను ఈ పాటలో చూపించే ప్రయత్నం చేశారు. ఈ పాటకు అనంత శ్రీరామ్ సాహిత్యాన్ని అందించగా, ఎఆర్ అమీన్ విభిన్నమైన ర్యాప్ మ్యూజిక్‌ను అందించారు. అలెగ్జాండ్రా జాయ్ తన గాత్రంతో పాటకు మరింత హైప్ తీసుకు వచ్చారు. మొత్తానికి సినిమాకు సంబంధించిన హడావుడి ఓ రేంజ్‌లో కొనసాగుతోంది. ఈ సమయంలో వచ్చిన పాట సినిమాపై మరింత అంచనాలు పెంచాయి. అయితే కొందరు మాత్రం ఈ పాట విషయమై పెదవి విరుస్తున్నారు. మణిరత్నం దర్శకత్వంలో చాలా ఏళ్ల తర్వాత కమల్ హాసన్ నటించిన సినిమా కావడంతో అభిమానులతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకుల్లోనూ అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా గతంలో వీరి కాంబోలో వచ్చిన నాయగన్ సినిమా రేంజ్‌లో మణిరత్నం థగ్ లైఫ్‌ను రూపొందించారని ప్రచారం చేస్తున్నారు. ఈ సినిమాలో కమల్ హాసన్‌కు జోడీగా త్రిష నటించగా ముఖ్య పాత్రలో అభిరామి నటించింది. ఈ సినిమాలో ఉన్న లిప్ లాక్ సీన్స్‌తో ట్రైలర్ మెప్పించింది. అదే సమయంలో కొన్ని వివాదాలు సైతం ఈ సినిమా చుట్టూ ఉన్నాయి. థగ్ లైఫ్ సినిమాలో మరో తమిళ హీరో శింబు సైతం నటించడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. తమిళంతో పాటు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున విడుదల కాబోతున్న ఈ సినిమాను కన్నడ ప్రేక్షకులు బ్యాన్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల కమల్ హాసన్ సినిమా ప్రమోషన్‌లో భాగంగా మాట్లాడుతూ కన్నడ భాషను చిన్నతనం చేసే విధంగా మాట్లాడారు అంటూ విమర్శలు వస్తున్నాయి. పలువురు కన్నడ భాష అంటే గౌరవం లేని కమల్ హాసన్ సినిమాను కర్ణాటకలో ఆడనిచ్చేది లేదు అంటూ ఆందోళన చేస్తున్నారు. బెంగళూరులో ఈ సినిమా షోలో పడటం అనుమానంగానే ఉంది. అందుకే థగ్ లైఫ్ తమిళ్‌తో పాటు తెలుగు, హిందీలో మాత్రమే విడుదల అయ్యే పరిస్థితి కనిపిస్తుంది. ప్రమోషన్ మాత్రం అన్ని భాషల్లో చేస్తున్నారు. విడుదల సమయం వరకు పరిస్థితులు ఎలా ఉంటాయో చూడాలి.



నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com



## చలికాలంలో మీ ఇమ్యూనిటీ పవర్‌ను ఇలా పెంచుకోండి.. ఇంట్లోనే చ్యవన్ ప్రాశ్‌ను ఇలా తయారు చేయండి..!



చిన్నతనంలో చాలా మంది చ్యవన్‌ప్రాశ్ లేహ్యాన్ని తినే ఉంటారు. ఈ రోజుల్లో చాలా మంది దీన్ని తినడం లేదు కానీ ఇమ్యూనిటీని పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల కంపెనీలకు చెందిన చ్యవన్ ప్రాశ్‌లు అందుబాటులో ఉన్నాయి. అయితే మార్కెట్‌లో ఉన్న చ్యవన్ ప్రాశ్‌లు వద్దనుకుంటే మీరు ఇంట్లోనే సులభంగా దీన్ని తయారు చేసుకోవచ్చు. ఇందులో అనేక రకాల ఆయుర్వేద మూలికలు కలుస్తాయి. దీన్ని రోజూ తింటే శరీర రోగ నిరోధక శక్తి పెరగడంతోపాటు అనేక లాభాలు కలుగుతాయి. ఇక చ్యవన్ ప్రాశ్ లేహ్యాన్ని ఎలా తయారు చేయాలి, దీని తయారీకి కావల్సిన పదార్థాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

### చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం ఇదే..

అనేక రకల ఆయుర్వేద మూలికలను వేసి తయారు చేసే చ్యవన్ ప్రాశ్ అనేక బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. చ్యవన్ అంటే ఒక ముని పేరు. ప్రాశ్ అంటే ప్రత్యేకమైన ఆహారం అని అర్థం. చ్యవన్ అనే ముని దీన్ని తయారు చేసినందున దీనికి చ్యవన్ ప్రాశ్ అనే పేరు వచ్చింది. చ్యవన్ ప్రాశ్‌ను చలికాలంలో కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో అనేక ఆరోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు చ్యవన్ ప్రాశ్‌ను ఎవరైనా సరే తినవచ్చు. చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేయడమే. దీంతో శరీర సహజసిద్ధమైన శక్తి ఉత్తేజితం అవుతుంది. శరీరం ఎర్ర రక్త, తెల్ల రక్త కణాలను మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేసుకుంటుంది. అలాగే చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే శ్లేష్మం పోతుంది. దీంతో శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. కనుక చలికాలంలో చ్యవన్ ప్రాశ్‌ను తప్పనిసరిగా తినాల్సి ఉంటుంది.

### కావల్సిన పదార్థాలు..

చ్యవన్ ప్రాశ్ లేహ్యం తయారీకి గాను కంపెనీలు పొటాషియం సార్బేట్‌ను ఉపయోగిస్తాయి. ఇది ఒక ప్రిజర్వేటివ్. కానీ మనం ఇంట్లో తయారు చేసే చ్యవన్‌ప్రాశ్‌కు ఇది అవసరం లేదు. మనకు కావల్సినప్పుడు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసుకుని వాడవచ్చు. చ్యవన్ ప్రాశ్ తయారీకి గాను తురమిన బెల్లం వాడాల్సి ఉంటుంది. అలాగే తేనె, ఇతర ఆయుర్వేద మూలికలు కూడా ఇందుకు అవసరం అవుతాయి. చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసేందుకు ఉసిరికాయలు 750 గ్రాములు, చక్కెర 750 గ్రాములు, తేనె 85 గ్రాములు, వెన్న పావు కిలో, నువ్వుల నూనె 75 ఎంఎల్, యాలకులు 25 గ్రాములు, త్రిఫల చూర్ణం 12 గ్రాములు, గుడుచి సత్వ 12 గ్రాములు, వంశలోచన్ 12 గ్రాములు, చందనం 10 గ్రాములు, పిప్పళ్లు 10 గ్రాములు, అల్లం (పొడి) 10 గ్రాములు, దశమూలం 5 గ్రాములు, బిర్యానీ ఆకులు 5 గ్రాములు, జాజికాయ 5 గ్రాములు, లవంగాలు 5 గ్రాములు, చైనీస్ దాల్చిన చెక్క 5 గ్రాములు, మిరియాలు 5 గ్రాములు, ప్రవాల భస్మం 2.5 గ్రాములు, మృగశృగ భస్మం 2.5 గ్రాములు, నాగకేసరం 2.5 గ్రాములు కావల్సి ఉంటుంది.

### ఎలా తయారు చేయాలి..?




అన్ని పదార్థాలకు చెందిన పొడులను కలిపి ఒక గాజు పాత్రలో వేసి పక్కన పెట్టాలి. ఉసిరికాయలను బాగా కడిగి పొడిగా అయ్యే వరకు ఉంచాలి. ఉసిరికాయల్లోంచి గింజలను తీసేయాలి. ఉసిరికాయలను కుక్కర్‌లో వేసి 2 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. తరువాత వాటిని పేస్ట్‌లా చేసి పక్కన పెట్టాలి. అనంతరం నాన్‌స్టిక్ పాన్ తీసుకుని అందులో వెన్న, నూనె, చక్కెర వేయాలి. అందులో ముందు సిద్ధం చేసుకున్న ఉసిరికాయ పేస్ట్‌ను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్‌ను చిన్న మంటపై పెట్టి ఉడికించాలి. దీంతో అందులో ఉన్న తేమ అంతా బయటకు పోతుంది. తరువాత ముందుగా సిద్ధం చేసి పెట్టుకున్న పొడులను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్ ఆఫ్ చేసి మిశ్రమం బాగా చల్లగా అయ్యే వరకు ఉంచాలి. అనంతరం ఆర్గానిక్ తేనె వేసి బాగా కలపాలి. తరువాత ఈ మిశ్రమాన్ని పొడిగా ఉండే గ్లాస్ బాటిల్‌లోకి తీసుకోవాలి. దీంతో చ్యవన్ ప్రాశ్ రెడీ అయినట్లే. దీన్ని మీరు కావల్సినప్పుడు తినవచ్చు. పెద్దలు దీన్ని రోజుకు ఒక టీస్పూన్ తినవచ్చు. పిల్లలకు అర టీస్పూన్ నుంచి పావు టీస్పూన్ సరిపోతుంది. ఎక్కువగా తింటే వేడి చేస్తుంది. ఇక చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల శరీరంలో వేడి పుడుతుంది కనుక దీన్ని కేవలం చలికాలంలోనే తినాలి. ఎండాకాలంలో తినకూడదు. ఇలా ఇంట్లోనే మీరు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసి వాడవచ్చు.

## పురుషులకే ఎక్కువ ముప్పు

ప్రొస్టేట్ క్యాన్సర్‌తోపాటు మరికొన్ని క్యాన్సర్ల బారినపడుతూ పురుషులు ప్రాణాలు కోల్పోతున్నారు. క్యాన్సర్‌కు ఆడ, మగ, చిన్న, పెద్ద తేడా లేదు. కానీ, మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పొగాకు ఉత్పత్తుల వాడకం, జన్యుపరమైన సమస్యల కారణంగా మగవాళ్లు అధికంగా క్యాన్సర్ రోగాల బారినపడుతున్నారు. మగవాళ్లని వెంటాడుతున్న క్యాన్సర్‌లపట్ల వాళ్లకు అవగాహన ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. పురుషులకు ఎలాంటి క్యాన్సర్లు ఎక్కువగా వస్తున్నాయి? వాటికి కారణాలు, చికిత్సతోపాటు ఆ వ్యాధులు



క్యాన్సర్.. అత్యంత ప్రమాదకరమైన వ్యాధి. దీని బారినపడుతున్నవాళ్లు ఏటా పెరుగుతున్నారు. ఈ వ్యాధి సోకే సగటు వయసు కూడా తగ్గిపోతున్నది. ఆధునిక వైద్య విధానాలు, సాంకేతిక పద్ధతుల్లో ఎంతో అభివృద్ధి జరిగింది. వీటి ద్వారా క్యాన్సర్‌ని గుర్తించడం, చికిత్స చేయడంలో ఎంతో మార్పు వచ్చింది. అయినా అవగాహనారాహిత్యం వల్ల క్యాన్సర్ మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. ప్రొస్టేట్ క్యాన్సర్‌తోపాటు నోటి క్యాన్సర్, పెద్దపేగు క్యాన్సర్, చర్మ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడుతున్నవాళ్లలో పురుషులే ఎక్కువగా ఉంటున్నారు.

### సిగ్గుపడితే సమస్యే

క్యాన్సర్ బారినపడిన పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్లే ఎక్కువ. సాధారణ క్యాన్సర్లతోపాటు పురుషులకు మాత్రమే వచ్చే ప్రొస్టేట్ క్యాన్సర్ బారినపడేవాళ్లు పెరగడం ఆందోళన కలిగించే పరిణామం. పురుష జననేంద్రియ వ్యవస్థలో ప్రొస్టేట్ అనే గ్రంథి ఉంటుంది. ఇందులో వీర్యం ఉత్పత్తి అవుతుంది. అలాగే మూత్ర విసర్జన, వీర్యస?లనాలను ఇది నియంత్రిస్తుంది. ఈ గ్రంథి మూత్రం రావడం, మూత్ర విసర్జన ఆపడం వంటి (స్విచ్చింగ్) నియంత్రణలకు ప్రేరణనిస్తుంది. మూత్రాశయానికి కింద, పురష నాళానికి పైన ప్రొస్టేట్ గ్రంథి కడుపులో అమరి ఉంటుంది. ఇది పురుష జననాంగాలకు సమీపంలో ఉంటుంది. ఈ గ్రంథికి క్యాన్సర్ సోకితే దానిని ప్రొస్టేట్ క్యాన్సర్ అంటారు. ప్రొస్టేట్ గ్రంథి క్యాన్సర్ బారినపడినప్పుడు మూత్రం విసర్జనలో తేడాలుంటాయి. మంట లేదా నొప్పి, మూత్ర విసర్జన పూర్తయిన భావన కలగకపోవడం లాంటి మార్పులుంటాయి. అలసట ఉంటుంది. ఈ లక్షణాలను చాలామంది పట్టించుకోరు. పరీక్షలు చేయించుకోరు. అందువల్ల ప్రొస్టేట్ క్యాన్సర్‌ని చాలా ఆలస్యంగా గుర్తిస్తున్నారు. తొలి దశల్లో గుర్తిస్తే ఏ క్యాన్సర్‌ని అయినా తేలిగ్గా నివారించవచ్చు. కానీ, ప్రొస్టేట్ క్యాన్సర్ లక్షణాలు తొందరగా బయటపడకపోవడం, బయటపడినా గుర్తించకపోవడం వల్లనే చివరి దశల్లో ఎక్కువ మంది వైద్యులను సంప్రదిస్తున్నారు. కాబట్టి మరణాలు కూడా పెరుగుతున్నాయి. ఈ వ్యాధి బారినపడకుండా మగవాళ్లు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

### పరీక్షలే పరిష్కారం

పురుషుల్లో.. కడుపులో జననాంగాలకు సమీపంలో నొప్పి కలిగితే ఇతర నొప్పి అనుకుని వదిలేస్తుంటారు. కొంతమంది ఆ నొప్పి గురించి అవగాహన లేక, ఉన్నా చెప్పుకోవడానికి సిగ్గుపడతారు. అదే తగ్గిపోతుందిలే అనే భావనతో ఉంటారు. కొన్నాళ్ల తర్వాత సమస్య తీవ్రంగా ఉంటే వైద్యులను సంప్రదిస్తారు. ఇలాంటి సమస్యలు వస్తే నిర్లక్ష్యం చేయకుండా ప్రొస్టేట్ క్యాన్సర్‌ని గుర్తించే ప్రొస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ (పీఎస్ఏ) రక్త పరీక్ష చేయించుకోవాలి. ఈ పరీక్ష క్యాన్సర్‌ని నిర్ధారించలేదు. కాబట్టి ప్రొస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ స్థాయిని బట్టి తర్వాత ఎం.ఆర్.ఐ., బయాప్సీ పరీక్షలు కూడా చేయించుకోవాలి. సాధారణంగా 50 ఏళ్లు దాటిన పురుషులు ఏడాదికి ఒకసారి ప్రొస్టేట్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలి. ప్రొస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ రక్తపరీక్ష, డిజిటల్ రెక్టల్ పరీక్ష ద్వారా ప్రొస్టేట్ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తారు. ఒకవేళ తండ్రి, తల్లి వైపు రక్తసంబంధీకుల్లో ఎవరైనా ప్రొస్టేట్ క్యాన్సర్ బారినపడితే 40 ఏళ్ల వయసు నుంచే ఏడాదికి ఒకసారి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవాలి.

### పుట్టుమచ్చలతో పొంచి ఉన్న ముప్పు

స్త్రీ, పురుషుల్లో చర్మంపై ఏర్పడే పుట్టుమచ్చలు కొన్ని సందర్భాల్లో చర్మ క్యాన్సర్‌లకు దారితీయొచ్చు. అందుకని చర్మంపై ఏర్పడే పుట్టుమచ్చలు పరిమాణంలో, ఆకారంలో మార్పులు గుర్తిస్తే వైద్యులను సంప్రదించాలి. చర్మంపై ఉన్న పుట్టుమచ్చలు సాధారణమైనవా లేక క్యాన్సర్ మచ్చలో నిర్ధారించేందుకు ఏబీసీడీఈ పద్ధతిని అనుసరించాలి. ఏబీసీడీఈ పద్ధతి అంటే

ఏ- ఒక పుట్టుమచ్చను రెండు అర్థ భాగాలుగా విభజించి చూసినప్పుడు రెండు భాగాలు ఒకేలా ఉండకూడదు. బీ- పుట్టుమచ్చ అంచులు లేత రంగులో లేదా గరుకుగా ఉండకూడదు. సీ- పుట్టుమచ్చ రంగులో మార్పు రాకూడదు. డీ- పుట్టుమచ్చ వ్యాసం 1/4 అంగుళం కన్నా ఎక్కువగా ఉండకూడదు. ఈ- పుట్టుమచ్చ చర్మం మీద ఉబ్బెత్తుగా, వాచినట్లుగా ఉండొద్దు. పుట్టుమచ్చను పరిశీలించినప్పుడు పై లక్షణాలు ఉన్నట్లయితే వైద్యుణ్ని సంప్రదించాలి.

### పెద్దపేగు క్యాన్సర్

పెద్దపేగులో తొలుత చిన్న గుల్లలు ఏర్పడి, అవి క్రమంగా క్యాన్సర్ కణుతులుగా మార్పుచెందే ప్రమాదం ఉంది. ఈ లక్షణాలు తరచుగా ఎదుర్కొంటుంటే పెద్దపేగు క్యాన్సర్‌గా అనుమానించాలి. ఆలస్యం చేయకుండా వైద్యులతో నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలి. డయేరియా, మలబద్ధకం సమస్యలు దీర్ఘకాలంగా ఉండటం. పొత్తికడుపు భాగంలో నొప్పి లేదా పట్టేసినట్లు ఉండటం. ఆకస్మికంగా బరువు తగ్గడం. మలద్వారం వద్ద రక్తస్రావం కావడం, మలంలో రక్తం పడటం. వీరు అప్రమత్తంగా ఉండాలి గతంలో క్యాన్సర్ వచ్చి తగ్గిన వారు. అల్సరేటివ్ కొలైటిస్ ఉన్నవారు. రక్త సంబంధీకుల్లో (తల్లిదండ్రులు, తోడబుట్టినవారు, పిల్లలు)ఎవరికైనా క్యాన్సర్ ఉన్నట్లు తేలితే అప్రమత్తంగా ఉండాలి. ఈ తరహా ఇబ్బందులు ఉన్నట్లయితే ప్రతి మూడేండ్లకు ఒకసారి ఎఫ్ఓబీటీ, ఫ్లెక్సిబుల్ సిగ్మాయిడో స్కోపి వంటి పరీక్షలు చేయించాలి.

### ఓరల్ క్యాన్సర్

భారత దేశంలో రోజురోజుకు పెరుగుతున్న పెరుగుతున్న క్యాన్సర్ కేసుల్లో నోటి (ఓరల్) క్యాన్సర్‌లు ఎక్కువగానే నమోదవుతున్నాయి. ఈ రోగుల్లోనూ పురుషులే అధికంగా ఉన్నారు. అందుకని ప్రతి వ్యక్తికీ నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ ఎంతో అవసరం. సాధారణంగా నోటిలో కలిగే ప్రాథమిక మార్పుల వల్ల కూడా ఈ రుగ్మతను ఆరంభ దశలో గుర్తించవచ్చు. పొగాకు ఉత్పత్తులు తినడం, పొగతాగడం, మద్యపానం తదితర కారణాల వల్ల ఈ నోటి క్యాన్సర్ వస్తుంది.

### చికిత్సా పద్ధతులు

క్యాన్సర్ సోకిన భాగం, వ్యాధి ఉన్న దశ, రోగి వయసు, మెడికల్ హిస్టరీ ఆధారంగా చికిత్సా పద్ధతులు ఆధారపడి ఉంటాయి. సర్జరీ, రేడియేషన్, కీమో, టార్గెటెడ్ థెరపీతోపాటు కొన్నిరకాల సమ్మేళన థెరపీలను కూడా అవసరానికి అనుగుణంగా ఇవ్వడం జరుగుతుంది. తొలి దశలోనే వ్యాధిని గుర్తిస్తే స్టేజ్-1, స్టేజ్-2లో కూడా కేవలం సర్జరీతోనే వ్యాధిని శాశ్వతంగా నయం చేయవచ్చు. సర్జరీ తర్వాత పునర్నిర్మాణ శస్త్రచికిత్స అవసరం ఎక్కువగా ఉంటుంది. స్టేజ్-3, 4లో ఉన్న రోగులకు కీమో, రేడియేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. 3 డీసీఆర్‌టీ, వీఎంఏటీ, ఐజీఆర్‌టీ, ఐజీకేటీ, బ్రాకీథెరపీ, బీమ్ థెరపీలాంటి ఆధునిక పద్ధతులతో రేడియోథెరపీ ద్వారా చికిత్స అందించవచ్చు. సాధారణంగా ఈ క్యాన్సర్లకు కీమో థెరపీ పాత్ర తక్కువగా ఉంటుందని చెప్పవచ్చు. కొన్ని సందర్భాలలో కీమోను మిశ్రమ చికిత్సగా అందిస్తారు. ఉపశమనం కోసం పాలియేటివ్ కేర్‌నూ ఉపయోగించాల్సి వస్తుంది.

## చలికాలంలో మెంతి ఆకులను తప్పక ఉపయోగించాల్సిందే.. ఎందుకంటే..?



మన వంట ఇంటి సామగ్రిలో ఒకటైన మెంతుల గురించి అందరికీ తెలిసిందే. మెంతులను పోపు దినుసులుగా ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. మెంతులను నీటిలో నానబెట్టి కూడా తాగుతుంటారు. మెంతులు కొందరికి పడవు. ఇవి వికారాన్ని కలగజేస్తాయి. కనుక మెంతులను తినేందుకు చాలా మంది వెనుకడుగు వేస్తుంటారు. అయితే మెంతులను తినలేని వారికి మెంతి ఆకు ఎంతో మేలు చేస్తుందని చెప్పవచ్చు. మెంతి ఆకు మనకు చలికాలంలో పుష్కలంగా లభిస్తుంది. ఈ సీజన్‌లో మెంతి ఆకులను తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు మెంతి ఆకుల్లో ఉంటాయి. మెంతి ఆకులను నేరుగా కూరగా చేసుకుని లేదా పచ్చడి, పప్పుతో కలిపి తినవచ్చు. మెంతి ఆకులను జ్యూస్‌లా చేసుకుని కూడా 30 ఎంఎల్ మోతాదులో తాగవచ్చు. మెంతి ఆకులను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

### సీజనల్ వ్యాధులకు చెక్..

మెంతి ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి, అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. చలికాలంలో మనకు దగ్గు, జలుబు, ఫ్లూ జ్వరం వస్తుంటాయి. అయితే మెంతులను తినడం వల్ల ఈ సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ వ్యాధులతో బాధపడుతున్నవారు మెంతి ఆకులను తింటే త్వరగా వీటి నుంచి ఉపశమనం లభిస్తుంది. మెంతి ఆకుల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. సుఖ విరేచనం అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అలాగే కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. చలికాలంలో మనకు వచ్చే జీర్ణ సమస్యలను తగ్గించడంలో మెంతి ఆకులు ఎంతో పనిచేస్తాయి. కనుక ఈ సీజన్‌లో మెంతి ఆకులను కచ్చితంగా తినాల్సి ఉంటుంది.

### చర్మ సంరక్షణకు..

మెంతి ఆకుల్లో అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ ఎ, సిలతోపాటు ఇతర మినరల్స్ కూడా మెంతి ఆకుల్లో సమృద్ధిగా ఉంటాయి. మెంతి ఆకుల్లో ఉండే విటమిన్ సి చర్మాన్ని సంరక్షిస్తుంది. చర్మం కాంతివంతంగా మారేలా చేస్తుంది. చలికాలంలో మన చర్మం పగులుతుంది. అయితే మెంతి ఆకులను తింటే చర్మం పగలకుండా చూసుకోవచ్చు. అలాగే చర్మం కాంతివంతంగా మారి మృదువుగా, తేమగా ఉంటుంది. మెంతి ఆకులను తినడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్‌ను సైతం తగ్గించుకోవచ్చు. ఈ ఆకుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి. మెంతి ఆకులను తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. దీంతో డయాబెటిస్ అదుపులోకి వస్తుంది. షుగర్ ఉన్నవారికి ఈ ఆకులు వరమనే చెప్పవచ్చు.

### అధిక బరువు తగ్గుతారు..

మెంతి ఆకుల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ ఆకులను తింటే గొంతు నొప్పి, గొంతు సమస్యలు తగ్గుతాయి. అలాగే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. ముక్కు దిబ్బడ తగ్గిపోతుంది. జలుబు నుంచి కూడా ఉపమశనం పొందవచ్చు. చలికాలంలో బరువు తగ్గడం చాలా కష్టంగా ఉంటుంది. కానీ మెంతి ఆకులను తింటే బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. ఈ ఆకులను తినడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. చలికాలంలో సహజంగానే శిరోజాల సమస్యలు వస్తుంటాయి. వెంట్రుకలు చిట్లిపోతుంటాయి. అలాగే చుండ్రు ఇబ్బందులకు గురి చేస్తుంది. కానీ మెంతి ఆకులను తినడం వల్ల ఐరన్, ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి శిరోజాలు రాలడాన్ని తగ్గిస్తాయి. జుట్టును కాంతివంతంగా మారుస్తాయి, జుట్టు పెరిగేలా చేస్తాయి. దీంతోపాటు చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా మెంతి ఆకుల వల్ల మనం ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.

## ఉసిరికాయల జ్యూస్‌ను ఇలా తయారు చేయండి... ఈ సీజన్‌లో రోజూ తాగితే ఎన్నో లాభాలు...!

ఉసిరికాయలు.. వీటినే హిందీలో ఆమ్లా అని.. ఇంగ్లిష్‌లో గూస్‌బెర్రీ అని పిలుస్తారు. వీటిని పోషకాలకు గనిగా చెబుతారు. ఆయుర్వేదంలో ఎంతో పురాతన కాలం నుంచి ఉసిరికాయలను ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేదం చెప్పిన త్రిఫలాల్లో ఉసిరికాయలు కూడా ఒకటి. దీంతో అనేక ఔషధాలను కూడా తయారు చేస్తారు. ఈ సీజన్‌లో మనకు ఉసిరికాయలు ఎక్కువగా లభిస్తాయి. ఉసిరికాయల్లో విటమిన్ సితోపాటు యాంటీ ఆక్సిడెంట్లు, అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఉసిరికాయలను తింటే శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది. ఉసిరికాయలను ఏ విధంగా అయినా సరే తీసుకోవచ్చు. దీన్ని జ్యూస్‌లా చేసి చాలా మంది తీసుకుంటారు. ఉసిరికాయ జ్యూస్ అయితే మనకు ఎప్పుడు కావాలంటే అప్పుడు మార్కెట్‌లో లభిస్తుంది. దీన్ని ఎప్పుడైనా సరే తెచ్చి తాగవచ్చు.

### రోగ నిరోధక శక్తికి..

ఉసిరికాయ జ్యూస్‌ను తాగడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అందుకనే ఈ జ్యూస్‌ను సూపర్‌ఫుడ్‌గా కూడా చెబుతారు. ఉసిరికాయ జ్యూస్‌ను తాగితే చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. వయస్సు మీద పడిన లక్షణాలు కనిపించవు. ఉసిరికాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌తో పోరాడి వాటిని నాశనం చేస్తాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు అంత త్వరగా రావు. యవ్వనంగా కనిపిస్తారు. కాబట్టి యవ్వనంగా కనిపించాలంటే ఉసిరికాయ జ్యూస్‌ను తాగాల్సి ఉంటుంది. ఈ జ్యూస్‌ను తాగడం వల్ల తీవ్రమైన వ్యాధుల నుంచి కూడా బయట పడవచ్చు.

### సహజసిద్ధంగా శక్తి..

ఉసిరికాయ జ్యూస్ మనకు సహజసిద్ధంగా శక్తిని అందిస్తుంది. దీన్ని తాగితే శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె పనితీరు మెరుగు పడి గుండె ఆరోగ్యంగా



ఉంటుంది. హైబీపీ తగ్గుతుంది. అనేక పోషకాలు కూడా లభిస్తాయి. ఉసిరికాయ జ్యూస్‌ను మనం ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. అందుకు గాను తాజా ఉసిరికాయలను అరకిలో తీసుకోవాలి. నీళ్లు 2 కప్పులు, తేనె లేదా చక్కెర (అవసరం అనుకుంటేనే) 2 నుంచి 3 టేబుల్ స్పూన్లు, నల్ల ఉప్పు చిటికెడు తీసుకోవాలి.

### ఇలా జ్యూస్‌ను తయారు చేయాలి..

ముందుగా ఉసిరికాయలను బాగా కడిగి దుమ్ము, ధూళి, మట్టి లేకుండా శుభ్రం చేసి బాగా ఆరబెట్టాలి. తరువాత విత్తనాలను తీసేసి కాయలను చిన్న ముక్కలుగా కట్ చేయాలి. తరువాత ఉసిరికాయ ముక్కలను బ్లెండర్‌లో వేసి అందులో ఒక కప్పు నీళ్లను పోసి మెత్తని పేస్ట్‌లా బ్లెండ్ చేయాలి. తరువాత ఒక శుభ్రమైన వస్త్రంలో పోసి వడకట్టాలి. వస్త్రాన్ని బాగా పిండుతూ జ్యూస్ తీయాలి. అందులో మిగిలిన కప్పు నీళ్లను పోసి బాగా కలపాలి. దీంతో రుచి బాగా స్ట్రాంగ్‌గా ఉండకుండా ఉంటుంది. ఇలా తయారు చేసిన జ్యూస్‌లో కావాలనుకుంటే కాస్త నల్ల ఉప్పు, తేనె లేదా చక్కెర కలిపి తాగవచ్చు. ఇలా తయారు చేసిన జ్యూస్‌ను మీరు రోజులో ఎప్పుడైనా సేవించవచ్చు. కానీ ఆయుర్వేద చెబుతున్న ప్రకారం ఉసిరికాయ జ్యూస్‌ను ఉదయం పరగడుపునే తాగితే మంచిది. దీంతో శరీర మెటబాలిజం పెరిగి బరువు తగ్గుతారు. అలాగే శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి. రోజంతా మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఇలా ఉసిరికాయల జ్యూస్‌ను తాగడం వల్ల మనం అనేక లాభాలను పొందవచ్చు.

## రోజూ పరగడుపునే మెంతుల నీళ్లను తాగడం అలవాటు చేసుకోండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు..!

మెంతులను మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తుంటాం. మెంతులను వేసి చాలా మంది ఊరగాయ పచ్చళ్లను పెడుతుంటారు. మెంతులను పోపు దినుసులుగా ఉపయోగిస్తుంటారు. అయితే మెంతుల వల్ల మనకు అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయి. మెంతులను రాత్రి పూట నీటిలో నానబెట్టి మరుసటి రోజ ఉదయం ఆ నీళ్లను తాగాలి. అనంతరం ఆ మెంతులను తినాలి. ఇలా రోజూ పరగడుపునే చేయాల్సి ఉంటుంది. తరువాత 30 నిమిషాల వరకు ఎలాంటి ఆహారం కానీ, ద్రవాలను కానీ తీసుకోరాదు. ఈ విధంగా మెంతులను రోజూ తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. మెంతుల్లో అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. వీటి వల్ల శరీరానికి పోషణ లభిస్తుంది.

### బ్లడ్ షుగర్ లెవల్స్..

మెంతుల నీళ్లను తాగడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ సమస్య ఉన్నవారు మెంతుల నీళ్లను కనీసం వారం రోజుల పాటు తాగితే కచ్చితంగా మార్పును గమనించవచ్చు. షుగర్‌ను తగ్గించడంలో మెంతుల నీళ్లు అద్భుతంగా పనిచేస్తాయి. మెంతుల వాసన కొందరికి నచ్చదు. కనుక మెంతులను తినకపోయినా వాటిని నానబెట్టిన నీళ్లను తాగవచ్చు. దీంతో షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. మెంతుల నీళ్లను సేవించడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా శోషించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి.

### జీర్ణవ్యవస్థ పనితీరుకు..



ఈ నీళ్లను తాగడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, కడుపులో మంట, మలబద్దకం వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ క్లీన్ అవుతుంది. పేగుల్లో ఉండే మలం, చెత్త, వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. దీంతో పెద్దపేగు కూడా ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెంచుతుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. రోగకారక క్రిములను నాశనం చేస్తుంది.

### అధిక బరువును తగ్గించడంలో..

అధిక బరువును తగ్గించడంలోనూ మెంతుల నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ఉదయాన్నే ఈ నీళ్లను తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. అలాగే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ లేదా గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. మెంతుల నీళ్లను తాగడం వల్ల చర్మానికి సైతం ఎంతగానో మేలు జరుగుతుంది. చలికాలంలో చర్మం పగలకుండా చూసుకోవచ్చు. చర్మం పొడిబారకుండా ఉంటుంది. చర్మం మృదువుగా మారి తేమగా ఉంటుంది. చర్మం ప్రకాశిస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. ఇలా మెంతుల నీళ్లను తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,epaper. www.prabhatha suryaa.com. Email. Prabhata surya @gmail.com.Rni TGTEL/25/A0784.